గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 జిష్ట నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 303 * హైద్రాబాదు 19—11—1963 మంగళవారం * 4 పేజీలు 7 నయాపైసలు

ప్లాట్లు మరియు బంగ్లా వేలం

(1) చిక్కడపల్లిలో వ్యా ఎం ర కేంద్రమున వివిధ పరిమితులలో ఆమోదం పొందిన 5 ప్లాట్లు 24-11-63 ఉ॥ 10-0 గం.

(2) మైసూరు కేఫ్ వెనుక (కర్నూలుమండి) పక్కా నిర్మాణమైన బంగ్లా నెం. 5-4-681 ని 24-11-63 ఉ॥ 9-0 గం. ఎస్టేట్ ఆక్షనీర్స్ ఫోన్ నెం. 34969 ద్వారా వేలం చేయబడును.

పాఠ్యగ్రంథాల తయ్యారీ సంస్థ ఏర్పాటు

శాసన సభలో విద్యామంత్రిచే బిల్లు ప్రతిపాదన

హైద్రాబాద్, నవం 18

సర్వస్వతంత్రమైన పాఠ్యగ్రంథాల తయ్యారీ సంస్థ ఏర్పాటునకు సంబంధించిన బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడానికి విద్యా మంత్రి శ్రీ వి. వి. జి. రాజుకు ఈవేళ శాసనసభ అనుమతి నిచ్చింది. ప్రస్తుతం విద్యాశాఖ అధీనంలో ఉన్న పాఠ్యగ్రంథ ముద్రణాలయాన్ని ఈ సంస్థ స్వాధీన పరుచుకొంటుంది.

నాణ్యగ్రంథాలు వ్రాయించడము సంకలన పరచడం. స్పష్టీకరించడము, ముద్రించడము, ప్రచురించడము, అమ్మకం, పంపిణీ వ్యవహారాలన్నీ ఈ బిల్లుద్వారా పాఠ్యగ్రంథాల తయ్యారీ సంస్థకు సంక్రమిస్తాయి.

ఈ సంస్థలో 11 మంది సభ్యులుంటారు. వారు: అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టరు, విద్యాశాఖ డైరెక్టరు, ఆర్థిక విద్యాశాఖల అధికారులిరువురు, రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీల నుండి ఒక్కొక్క సభ్యుడు, ఇద్దరువిద్యావేత్తలు, ఒక వ్యాపారస్తుడు.

కొన్ని సహాయతా సంస్థలు కానుకగా ఇచ్చిన కొన్ని వస్తువుల్ని అక్రమంగా తమవద్దనే ఉంచుకోడాన్ని నిరోధించే మరో బిల్లు ప్రతిపాదనకు కూడా శాసన సభ విద్యామంత్రి శ్రీ వి.వి.జి రాజుకు నేడు అనుమతి నిచ్చింది. పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనకార్యక్రమంకొరకు గాని, ఆసుపత్రిలో వినియోగానికి గాని, సమాజాభివృద్ధి కేంద్రాలకుగాని, ప్రసూతి శిశుసంక్షేమకేంద్రాలకుగాని కేర్ సంస్థ, యూనిసెఫ్ సంస్థ వంటివి విరాళముగా ఇచ్చిన మందులు, ఆహారపదార్థాలు, పరికరాలు, వాహనాలు, పాలపొడి, బియ్యము, వనస్పతి మున్నగు వాటి నిత్యామేవాడుకోడము లేదా అమ్ముకోడము నేరముగా ఈబిల్లుద్వారా శిక్షార్హము చేయబడుతుంది.

రాష్ట్రములో నవీన శాస్త్రీయ వైద్య విధానాన్ని అనుసరించేడాక్టర్ల నమోదుకు సంబంధించిన చట్టము సవరించి క్రోడీకరించేబిల్లు ప్రతిపాదనకు కూడా శాసనసభ యీ వేళ ఆరోగ్య మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్‌కు అనుమతి నిచ్చింది. చనిపోయినవారి నేత్రాల్ని పరిశోధనా ప్రయోజనాలకై వాడడానికి వీలుగా వైద్యమంత్రి తెచ్చిన మరోబిల్లు ప్రాంతీయ సంఘము అభిప్రాయానికి నివేదించబడింది.

మూడు దినాల వెలవు అనంతరము నేటి సాయంత్రము శాసనసభ సమావేశమైంది. ప్రాంతీయ సంఘము నివేదించిన మేరకు నేడు 5 బిల్లులు ఆమోదించబడ్డాయి. అవి: రాతిక్షు పడకలు సప్లయిచేసే వ్యాపారాన్ని నిరోధించే బిల్లు, అంటువ్యాధులబిల్లు, పాథాలజీ లాబొరేటరీ బిల్లు, నర్సులు మంత్రసానుల బిల్లు, కుష్ఠువ్యాధి నిరోధకబిల్లు.

నగరవిద్యార్థులపై కేసు ఉపసంహరణ

హైద్రాబాద్, నవం 18

నవంబరు 5వ తేదీన మదీనా బిల్డింగ్స్ సమీపాన ఒక ఆర్.టి.సి. కండక్టర్‌తో జరిగిన సంఘర్షణను పురస్కరించుకొని విద్యార్థులపై పెట్టిన న్యాయ విచారణను నగర పోలీసు ఉపసంహరించుకుంది.

నిజాం కాలేజీ విద్యార్థుల సంఘము అధ్యక్షుడు ఈ నిర్ణయాన్ని వెల్లడించారు.

విద్యార్థి ప్రతినిధివర్గం పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ ను కలుసుకొని విద్యార్థుల అభిప్రాయాలను ఆయన దృష్టికి తీసుకవచ్చినదని విద్యార్థి సంఘము అధ్యక్షుడు తెలిపాడు. ఆ కండక్టరు అఘాయిత్యానికి పూనుకున్నప్పటికీ విద్యార్థులు ప్రశాంతనీయమయిన సమైక్యతను, సహనాన్ని ప్రదర్శించారని ఆయన అన్నారు.

భవిష్యత్తులో యెట్టి సంఘర్షణలు జరుగకుండా ఉండేందుకుగాను విద్యార్థులకు రవాణా సౌకర్యాలు మెరుగు పర్చడానికి బస్సుల సంఖ్యను పెంచేందుకు రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షుడు వైస్ - అడ్మిరల్ ఆర్. డి. కశాశ్రీ వాగ్దానం చేశారని విద్యార్థి సంఘాధ్యక్షులు తెల్పారు.

రష్యా పోలండులనుంచి ట్రాక్టర్ల దిగుమతి

న్యూఢిల్లీ, నవంబరు 18

దేశంలో వ్యవసాయ రంగం రక్షణావసరాలను తీర్చడానికిగాను సోవియట్ యూనియన్ నుంచి 2290 ట్రాక్టర్లనూ, పోలండునుంచి కొంతకాలం వాడిన వెయ్యి ట్రాక్టర్లనూ దిగుమతి చేసుకునేందుకు భారత ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని కేంద్ర వ్యవసాయ మంత్రి యీవాళ రాజ్యసభలో శ్రీ ఎ. డి. మణి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

పాకిస్థాన్‌లో 8లక్షల మందికి సైనిక శిక్షణ

రావల్పిండి, నవం 18

పాకిస్థాన్ సరిహద్దుల్లో భారతీయ సేనల చర్యవల్ల ఏర్పడిన పరిస్థితుల్ని ఎదుర్కొడానికి అంటూ కారణము పేర్కొని పాకిస్థాన్‌లో దాదాపు 8 లక్షల మందికి సైనిక శిక్షణ ఇవ్వబడగలదని పాక్ జాతీయ అసెంబ్లీలో అధికార పక్ష నాయకుడు రవాణామంత్రి అగు సోబూర్ఖాన్ ఈవేళ ప్రకటించాడు.

నిన్న నాతడు ఢాకాకు వెళుతూ లాహోరులో విలేఖరులతో ముచ్చటించినప్పుడు కాలేజీలలోనూ, యూనివర్సిటీలలోను సైనిక శిక్షణను నిర్బంధించాలనితలపెట్టినట్లుపేర్కొన్నాడు.

పశ్చిమ పాకిస్థాన్ ఆర్థిక మంత్రి నసూర్ ఖాదిర్ కూడా ఒక ప్రకటన చేస్తూ శారీరక పుష్టి కలవారందరికీ సైనిక శిక్షణ ఇప్పించాలని తానూ భావిస్తున్నాననన్నాడు.

ధరలు పెరుగుతున్న మాట వాస్తవమే

అయితే ఇది ఒక్క ఆహారశాఖకే పరిమితమైన సమస్యకాదని రాజ్యసభలో శ్రీ థామస్

న్యూఢిల్లీ, నవం 18

రాజ్యసభ శీతాకాల సమావేశము ఈవేళ ప్రారంభమైనప్పుడు దేశంలో ఆహార పదార్థాల అధిక ధరల సమస్య చక్కెర బెల్లం కొన్ని ప్రదేశాలలో కొంతగాఉన్న సమస్య ప్రభుత్వదృష్టికి తేబడ్డాయి. ప్రశ్నపరంపరకు జవాబిస్తూ ఆహార శాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ.ఎం. థామస్ ఆహార వస్తువుల ధరలు పెరుగుతున్నమాట వాస్తవమేననీ అయితే ఇది చాలా విస్తృత సమస్య అనీ కేవలం ఆహార శాఖకేపరిమితమైలేదనీ అన్నారు.

ఢిల్లీలోనే కంట్రోలులేని రోజుల్లో సాధారణ వినియోగ స్థాయినిమించి 7500 టన్నుల చక్కెర పంపిణీ అవుతున్నప్పటికీ చక్కెర కొరత కనిపించడము దురదృష్టకరమనీ థామస్ అన్నారు. ఇక బెల్లం విషయములో బెల్లం ఉత్పత్తి రాష్ట్రాల్లో ధరలుతగ్గుముఖంపట్టే చర్యలు తీసుకోబడుతున్నాయనీ కొరత రాష్ట్రాలకు ఉత్పత్తి రాష్ట్రాల నుండి బెల్లం సరఫరాకు కూడా చర్యలు గైకొంటున్నామనీ శ్రీ థామస్ తెలిపారు.

ధరల విషయము ఎప్పటికప్పుడు పరిశీలించబడుతూ ఆయా చర్యలు గైకొనబడుతుంటాయనీ ప్రస్తుతం ఇదమిత్థముగా చర్చించబడుతున్న చర్య లంటూ ఏమీ లేవనీ మరో ప్రశ్నకాయన జవాబిచ్చారు.

కిందటేడు ఆహారధాన్యాల రాలు బడి 2 మిలియన్ టన్నుల వరకూ తక్కువ అయిందనీ ఈసారి పంట బాగానే ఉంటుందని ఆశిస్తున్నామనీ శ్రీ థామస్ అన్నారు. ధరల్ని అదుపులో ఉంచేందుకు చవుక ధరల దుకాణాలకు సప్లయిలు ఎక్కువ చేస్తున్నామనీ క్రిందటేడు 7 లక్షల టన్నులు ఈ దుకాణాలకిస్తే ఈఏడాది అక్టోబరు ఆఖరువరకూ 9లక్షల టన్నులబియ్యం సరసరా చేయడం జరిగిందనీ థామస్ వివరించారు. అలాగే క్రిందటేడు 2.6 మిలియన్ టన్నులగోధుమ ఈ దుకాణాలద్వారా అమ్మకానికి విడుదలకాగా ఈయేడాది అక్టోబరు ఆఖరు వరకు 2.9మిలియన్ టన్నుల గోధుమ ఇచ్చినట్లాయన పేర్కొన్నారు.

మనియార్డర్ ఫారాలపై ప్రకటనలు

తంతి తపాలాశాఖ పరిశీలన

న్యూఢిల్లీ, నవం 18

మనియార్డరు ఫారాలమీద అడ్వర్టయిజుమెంట్లు ముద్రించడానికిగల ఒక ప్రతిపాదనను తంతి తపాలాశాఖ పరిశీలిస్తున్నట్లు ఈవేళ రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ డిప్యూటీ మంత్రి శ్రీ భగవతి తెలియజేశారు. ఇటువంటి ఆలోచన రిజిస్టర్డు అక్నాలెడ్జిమెంటు ఫారం విషయమై ఏమీ లేదని కూడా ఆయన చెప్పారు.

గుజరాత్ ఐ. జి. పి. సస్పెన్షన్

అవినీతి, లంచగొండి నేరారోపణ

అహ్మదాబాద్, నవంబరు18

గుజరాత్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ జె. డి. నాగర్వాలాను అవినీతి, లంచగొండితనము నేరారోపణలతో రాష్ట్రప్రభుత్వము సస్పెండు చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యీరాత్రి ప్రకటించారు.

అవినీతి నిరోధక సంస్థవారు ఆయన పైకోర్టులో కేసు నమోదు చేశారు కూడా.

శ్రీ నాగర్వాలానుండి ఛార్జి తీసుకొని అహ్మదాబాద్ పోలీసు కమిషనరు శ్రీ ఎస్. రామయ్యరు తాత్కాలిక ఐ. జి. పి. గా వ్యవహరిస్తున్నారు.

మొరాకో-అల్జీరియా వివాద మధ్యవర్తిత్వ కమీషన్ ఏర్పాటు

ఏడు రాజ్యాలకు ప్రాతినిధ్యం

అడిస్ అబాబా, నవం 18

మొరాకో-అల్జీరియా సరిహద్దువివాదం పరిష్కారానికి మధ్యవర్తిత్వము నిర్వహించే కమీషన్ ఏర్పాటుపై ఆఫ్రికా సమైక్యతా సంస్థకు చెందిన రాజ్యాల విదేశాంగ మంత్రులు ఈ ఉదయం అంగీకారానికి వచ్చారు. ఈ కమీషన్‌లో దిగువ ఏడు రాజ్యాలకు ప్రాతినిధ్యం ఉండగలదు:

ఇథోపియా, మాలి, సెనెగల్, ఐవరీకోస్టు, సూడాన్, టాంగనీకా, నైజీరియా.

దేశంలో తేలిక తరహా టాంకుల తయ్యారీకి ఆలోచనలు

న్యూఢిల్లీ, నవం 18

భారతదేశంలో తేలికతరహా టాంకుల నిర్మాణానికై ప్రస్తుతం భారత పర్యటనలోఉన్న ఒక ఫ్రెంచి ప్రతినిధి బృందానికి-భారత ప్రభుత్వానికి మధ్య సంప్రదింపులు సాగుతున్నట్లు ఈవేళ లోకసభలో రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియ జేశారు. ఫ్రెంచి ప్రతినిధి బృందం నవంబరు 7న భారత దేశానికి వచ్చింది.

ఈవేళ రక్షణ మంత్రి శ్రీ చ్యవన్, ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కలిసి రాడారు కేంద్రాలను సందర్శించారు.

గోవా ఇంకా పోర్చుగీసుప్రాంతం!

ఐక్యరాజ్య సమితి ఇయర్‌బుక్ లో సమాచారంపై లోకసభలో చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 18

ఐక్యరాజ్యసమితి ఈ ధ్య ప్రచురించిన "ఇయర్ బుక్"లో గోవా డయ్యూ డామన్‌లు పోర్చుగల్ సముద్రాంతర రాష్ట్రాలని పేర్కొనబడిన విషయమై ఈవేళ లోకసభలో విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ స్పష్టపరిచారు.

దానిపైయిటువంటి పెద్దపొరబాట్లు ఐక్యరాజ్య సమితివంటి ప్రపంచ సంస్థ చేయడంపట్ల ఆశ్చర్యము వచ్చాయి. శ్రీ నాథ్ పాయ్ సమితి యిటువంటి పొరబాట్లు సరిదిద్దేవరకూ సమితికి చెల్లించే ఖర్చు వాటా మొత్తాన్ని భారతదేశం చెల్లించరాదని సూచించారు. ఈ సూచనను వ్యతిరేకిస్తూ పర్రికాని శ్రీ నెహ్రూ ధనం చెల్లించకపోవడమంటే సమితినుండి వైదొలగడమనే అర్థమన్నారు.

సమితి ఇయరుబుల్ లోఉన్న పొరబాటును గురించి భారత శాశ్వత ప్రతినిధి సమితి కార్యాలయానికి వివరించారనీ ఈ ఇయరుబుక్ గోవా ప్రాంతాల విషయమై సమితి ధ్రువపరచకమునుపు తయారైఉంటుందనీ శ్రీమతి లక్ష్మీమీనన్ అన్నారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ ఈ ఇయరుబుక్ సర్క్యులేషను నుండి తొలగించే ఉద్దేశంకూడా లేదన్నారు.

రాజ్యసభలో శ్రద్ధాంజలి

రాజ్యసభలో ఈవేళ అధ్యక్షుడు జాకిరుహుస్సేన్ గత 12 సంవత్సరాలుగా పార్లమెంటు కార్యదర్శిగా పనిచేసి అక్టోబరు 8న చనిపోయిన శ్రీ ఎస్.ఎన్. ముఖర్జీ సేవలను ప్రస్తుతిస్తూ జోహార్లర్పించారు. మరో సభ్యుడు శ్రీ అమలోక్‌చంద్ మృతికి కూడా సంతాపం వెల్లడించబడింది. రాజ్యసభ వారు2 నిమిషాలమౌనం పాటించారు.

రాష్ట్రంలో చెరువుల క్రింద 14.61 లక్షలఎకరాల సేద్యం

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడి

హైద్రాబాద్, నవం 18

రాష్ట్రంలో చిన్న నీటిసాగు వనరులగు చెరువులు 60726వరకూ ఉన్నాయనీ వాటికింద మొత్తం 1461320 ఎకరాలభూమి సాగవుతున్నదనీ1961 ఏప్రిల్ నుండి వీటినిర్వహణ రివెన్యూ శాఖ నుండి పంచాయతి సమితులకు జిల్లా పరిషత్తులకు అప్పగించబడిందనీ ఈవేళ శాసన సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్లానింగ్ మంత్రికి బదులుగా వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి తెలియబరిచారు. తెలంగాణలో వంద ఎకరాల ఆయకట్టుగల చెరువులే సమితుల అధీనంలో ఉన్నారుని ఆంధ్రప్రాంతంలో 200ఎకరాల ఆయకట్టుగల చెరువులుకూడా సమితి ఆధీనంలో ఉంచబడ్డాయనీ మరో ప్రశ్నకాయన జవాబిచ్చారు.

రాష్ట్రములో పంచాయత్‌రాజ్ సబార్డినేట్ సర్వీసు ఏర్పాటు చేయాలన్న తలంపు ప్రభుత్వాలోచనలో ఉన్నట్లుకూడా ఆయన మరో ప్రశ్నకు సమాధానముగా పేర్కొన్నారు.

మూడో ప్రణాళిక క్రింద 14 వరద నిరోధక పథకాలు చేపట్టాల్సిఉన్నవనీ తమ్మిలేరు రిజర్వాయరు, ఎర్రకాల్వ రిజిర్వాయరు, ఉప్పుచేరు విస్తరణ పథకాలు కేంద్ర జలవిద్యుత్కమీషనుకు పంపబడ్డాయినీ ఒక ప్రశ్నకు జవాబు నిస్తూ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి తెలిపారు.

శ్రీశైలం ప్రాజెక్టుమీదవని కొనసాగించవచ్చునని కేంద్రం మంజూరీ లభించిందనీ దాని సాంకేతిక వ్యవహారాల మంజూరీ ఇంకా లభించలేదనీ ఆరేళ్ళలో ఈ ప్రాజెక్టు నిర్మాణము పూర్తి కావచ్చుననీ ఇంకొక సభ్యుని ప్రశ్నకు శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి జోక్యంతీసుకొని సాంకేతికవ్యవహారాల మంజూరీకొంతఆలస్యమౌతుందనీ నాగార్జునసాగరుప్రాజెక్టు విషయంలో ఇందుకు రెండేళ్ళు పట్టిందనీ పేర్కొన్నారు.

గోదావరి నదిపై రైలు - రోడ్డు వంతెన నిర్మించాలనే కేంద్రానికి తెలుపడం జరిగిందనీ కేంద్రామోదం లభించిన తర్వాత పని మొదలు కాగలదనీ రవాణా మంత్రి శ్రీ మీరన్మాదలీ ఖాన్ ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

న్యాయమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రములో మొత్తం 72 న్యాయస్థానాలు ప్రయివేటు భవనాల్లోఉంటున్నాయనీ వాటికి ఏటా రు. 97974 లు అద్దె చెల్లించబడుతున్నదనీ చెప్పారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి కాకినాడలో పారుకులివరు ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు తలంపు ఉన్నదనీ మత్స్య పరిశ్రమలోవాడే యంత్ర నౌకలు మూడో ప్రణాళికలో 200 వరకూ తయారుచేయాలన్న లక్ష్యము ఉండగా 1962-63 సంవత్సరాంతానికి 60 సిద్ధపరుపబడినవనీ తెలియ జేశారు.

మొరాకో తొలి పార్లమెంటు ప్రారంభం

రాబత్, నవం 18

మొరాకో తొలి పార్లమెంటుకు రెండవ హుస్సేన్ రాజు ప్రారంభోత్సవం జరిపారు.

దాదాపు 12 శతాబ్దాలకు పైబడి తనకూ తనవారికీ సంక్రమిస్తూ వచ్చిన కొన్ని అధికారాలను ఇప్పుడు పార్లమెంటు ప్రతినిధులకు తానుదత్తంచేస్తున్నట్లు హుస్సేన్ రాజు తన ప్రారంభోపన్యాసంలో పేర్కొన్నారు.

మొరాకో యూనివర్సిటీ సమావేశ మందిరంలో ఈ పార్లమెంటు సమావేశము ప్రారంభమైంది. ఇంకా పార్లమెంటు భవనం తయారు కాలేదు.

వైల్వే రిజర్వేషన్ బ్లాకు మార్కెటు వ్యాపారం

నిరోధానికి రైల్వే చట్టం సవరణ బిల్లు తేబోతున్నట్లు శ్రీరామస్వామి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 18

రైళ్లలో మూడో తరగతి రిజర్వేషన్ వ్యవహారములో బ్లాకు మార్కెట్ వ్యాపారం సాగుతున్నట్లు కొన్ని ఫిర్యాదులు ప్రభుత్వానికి చేరినట్లు ఈవేళ రాజ్యసభలో రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి అంగీకరించారు.

ఈఫిర్యాదులు విచారించబడి కొన్ని కేసుల్లో కోర్టు ద్వారా శిక్షలు విధించినట్లు కూడా శ్రీ రామస్వామి ఒక ప్రశ్నకు జవాబు సందర్భంగా తెలియజేశారు. ఇటువంటి బ్లాకు మార్కెట్ వ్యాపారం రైల్వే అధికారియే చేసినట్లయితే కమ శిక్షణ చర్యలుగైకొన్నట్టు ఆయన చెప్పారు.

ఇటువంటి అక్రమపద్ధతులను నిరోధించే ఉద్దేశంతోనే ఈ పార్లమెంటు సమావేశాల సమయంలోనే భారత రైల్వేచట్టాన్నిసవరిస్తూ బిల్లు తేబోతున్నట్లు శ్రీ రామస్వామి పేర్కొన్నారు. అధికారానుమతి గల రైల్వే ఉద్యోగిగాని ఏజెంట్ గాని కాక మరెవ్వరు రైల్వే రిజర్వేషన్ టికెట్లు అమ్మినా శిక్షింపబడి ఆ టికెట్లరుసుం రైల్వేలకు చెందేట్లు ఈ బిల్లులో అవకాశం కల్పిస్తున్నారు.

నిబంధనల ప్రకారమైతే ఒకప్యాసెంజరు నాల్గు రిజర్వేషను టికెట్లేకొనే వీలుంటుంది ఇంతకన్నా ఎక్కువ సంఖ్య టికెట్లు కొంటే వాని వివరాలన్నీ నమోదు చేసేందుకు ఒక రిజిస్టరు ఏర్పాటవుతుంది.

హోటల్‌లో అగ్ని ప్రమాదం

26 మంది జాడ తెలియని స్థితి

అట్లాంటిక్ సిటీ (న్యూజెర్సీ) నవం 18

అట్లాంటిక్ మహా సముద్రతీరంలో ఉన్న యీ నగరంలోని సర్ఫ్‌సైడ్ హోటల్‌లో ఈవేళ జరిగిన ఒక అగ్ని ప్రమాదంలో 26 గురి పత్తా తెలియరావడంలేదు. ఆ హోటల్‌లో మొత్తం 40 మంది ఉంటున్నారట. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు హోటల్‌లో ఎంత మంది ఉన్నదీ ఎవరికి తెలియదు. త్వరలోనే మాటలు పాకి సరిసరాల్లోని మరో మూడు ఇళ్ళుకూడా అంటుకున్నాయి.

శైపూరు, నవం 18

కాపలావ్యక్తి ఎవరూలేని ఒక లెవెల్ క్రాసింగ్‌వద్ద ఒక గుడ్సుసైలుతో ఒక ప్యాసింజరుబస్సు ఢీ కొన్న ప్రమాదంలో ఈ సాయంత్రం 8 మంది చనిపోయారు, ముగ్గురు గాయపడ్డారు. జోధపూరుకు 100కిలోమీటర్లదూరాన ఈ ప్రమాదం జరిగింది. బస్సులో 31 మంది ప్రయాణికు లున్నారు, లెవెల్ క్రాసింగు పొటరు సిగ్నల్‌కు సమీపంలోనే ఉన్నదట.

చక్కెర ధరల్ని పెంచుతూ ఉత్తర్వు

న్యూఢిల్లీ, నవంబరు 18

దేశంలోని వివిధ ప్రదేశాలలో చక్కెర ఫ్యాక్టరీ ధరలను క్వింటల్‌కు మూడు రూపాయలనుండి 8 రూపాయల వరకూ పెంచుతూ ఈవేళ కేంద్రప్రభుత్వం ఒక ప్రకటనచేసింది. ఈ కొత్త ధరలు తక్షణమే అమలులోకి వస్తాయి.

అక్టోబరు 30 న చెరకుధర పెంచుతూ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయము ప్రకారం ఈ చక్కెర ధరలు ఇప్పుడు పెంచబడ్డాయి.

రాష్ట్రాల్లోనయితే వివిధ ప్రదేశాల్లోని ఫ్యాక్టరీల నుండి వచ్చే చక్కెర ధరలన్నింటినీ క్రోడీకరించిన ధరకు పంపిణీచేయాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. ఇందువల్ల ఒక ప్రదేశములో ఉండే తక్కువధర, మరో ప్రదేశంలో ఉండే ఎక్కువ ధరల తేడాలు సమిత మధ్యవర్తికి లాభం అందకుండా కొనుగోలుదారే లాభము పొందే వీలుంటుంది.

ఒరిస్సాలో కలరా మరణాల సంఖ్య 943కు పెరుగుదల

భువనేశ్వర్, నవం 18

ఒరిస్సాలో ప్రస్తుతం వ్యాపించిన కలరా వ్యాధివల్ల అక్టోబరు 1 నుండి ఇప్పటివరకూ మొత్తం 943 మంది మరణించారు.

కటక్ జిల్లా, బారాసోరు జిల్లాలందు ఈకలరావ్యాధి ముమ్మరించింది.

ఇంకా పత్తాదొరకని సైనికులు 770

న్యూఢిల్లీ, నవం 18

ఇండియా - చైనా సరిహద్దు పోరాటంలో ఇంకా ఇప్పటికీ పత్తా తెలియకుండాఉన్న భారత సైనికుల సంఖ్య 770 వరకూ ఉన్నట్లు ఈవేళ లోకసభలో రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెల్లడించారు.

మలేశియాలో యువకులకు రక్షణ దళాల్లో చేరాలని ఉత్తర్వు

కౌలాలంపూర్, నవం 18

జాతీయ సర్వీసు ఆర్డినెన్స్‌ను ఈ రాత్రి జారీచేస్తూ మలేశియా రాజు యాంగ్డీ పెర్దువాన్ అగాంగ్ దేశంలో 21 నుండి 28 సంవత్సరాల మధ్య వయస్సు యువకులందరూ సైనిక శిక్షణకు నమోదు కావాలని ఉత్తర్వు చేశారు. ఈ ఉత్తర్వు పరిధిలోకి వచ్చేవారెవ్వరూ కూడా అధికారుల అనుమతి ప్రమేయంలేనిదే దేశంవిడిచిపోరాదని కూడా నిబంధించబడింది.

స్థానిక పౌరసత్వాన్ని స్వీకరించిన అనేక వేలమంది భారతీయులు ఈ ఉత్తర్వు మూలముగా భారత దేశానికి రావడం ఇప్పుడు కష్టమవుతుంది.

మలేశియా ఫెడరేషన్‌ను ఎదుర్కొడానికి ఇండోనీషియా కావిస్తున్న శత్రుచర్యలనుండి జాగ్రత్తపడే నిమిత్తము మలేశియా కావిస్తున్నకృషిలో ఈ ఆర్డినెన్స్ ఒకభాగం.

రక్షణ దళాల్లోకి యువకుల్ని నమోదుచేసుకొనేందుకుదేశంలో 150 కేంద్రాలు ఏర్పాటయ్యాయి కూడా.

ప్రభుత్వ వ్యవస్థల అజ్ఞాయిషీ సంఘం

15గురు పార్లమెంటు సభ్యులతో ఏర్పాటుకు లోకసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబరు 18

ఈవేళ పార్లమెంటు ఉభయసభల శీతాకాల సమావేశాలు ప్రారంభమైనాయి. లోకసభలో ప్రభుత్వరంగములోని వ్యవస్థల నిర్వహణపై అజ్ఞాయిషీ చేయగల ఒక ప్రత్యేక పార్లమెంటరీ సంఘాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదన ఈవేళ చర్చకు రాగా అన్ని పక్షాలవారూ బలపరిచారు. వేగవంతమైన పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ వ్యవస్థల నిర్వహణ వ్యయాల పరిచయానికిగాను ఇటువంటి సంఘము ఏర్పాటు అవసరమని మంత్రి శ్రీనిత్యానంద కానుంగో ఈప్రతిపాదన ప్రవేశపెడుతూ అన్నారు.

ఈప్రతిపాదన ప్రకారం ఈ పార్లమెంటరీ కమిటీలో 15గురు సభ్యులుంటారు. (లోకసభనుండి 10 మంది, రాజ్యసభనుండి 5గురు.) ప్రభుత్వ వ్యవస్థలకు సంబంధించి సంతవరకూ ఈ పార్లమెంటరీ సంఘం అంచనాల సంఘము, పబ్లికు అకౌంట్ల సంఘమూ చేసే పనులన్నీ చేస్తుంది. ఈ సంఘ సభ్యులకు ఏటా ఐదోవంతు మంది రిటైరయ్యే పద్ధతిపై 5 ఏళ్ళ సభ్యత్వం ఉంటుంది. ఈ నిబంధనను చర్చలో పలువురు సభ్యులు వ్యతిరేకించారు. ఇప్పుడీ కమిటీ ఏర్పాటుచేస్తే ఇందులో ఉండే సభ్యులంతా మరో 8న్నర సంవత్సరాల్లో పార్లమెంటుకు జరగాల్సిఉన్న ఎన్నికల్లో గెలుస్తారన్న నమ్మకమేమిటని ప్రశ్నించారు. అప్పుడు ఈ కమిటీ సభ్యుల పదవీకాల పరిమితి పర్యస్తత లోకసభ కాలపరిమితికి సవరించబడింది. ఈ కమిటీలో ఉండే రాజ్యసభ సభ్యులకు లోకసభ సభ్యులతో సమానస్థాయి ఉంటుందని శ్రీ కానుంగో హామీ ఇచ్చారు.

చర్చ రేపుకూడా సాగుతుంది.

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడరీ)

ప్రత్యేక చట్టం క్రింద ఇండియాలో ఇన్‌కార్పొరేట్ చేయబడినది

సభ్యుల బాధ్యతలు పరిమితమైనవి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

మేనేజిమెంటు వారు

నిజామాబాద్ జిల్లా (ఆంధ్రప్రదేశ్)

బాన్స్‌వాడా బ్రాంచీ

18-11-1963 సోమవారం నుండి

ప్రారంభించనైనదని తెలుపుటకు సంతసించుచున్నారు.

గుడివాడలో కవి సన్మానం

గుడివాడ, నవం 18

ఇటీవల శ్రీ వారణాసి లక్ష్మీ నారాయణకవిగారిని శ్రీ బాపూజీ సేవాసంఘంవారు శ్రీ కాకాని నరసింహారావు అధ్యక్షతను సన్మానించినారు. శ్రీ యల్లంభొట్ల రాధాకృష్ణ మూర్తి స్వాగతవచనం సమర్పించారు. శ్రీ పెద్దింటి రామమూర్తి, శ్రీ కోగంటి దుర్గామల్లి కార్జునరావు, శ్రీ పొట్లూరి నాగభూషణం, శ్రీ పెయ్యేటి వెంకటావు, శ్రీ కోటపర్వనాభం, శ్రీ కృత్తివెంటివెంకటేశ్వరరావు, శ్రీ కోడూరి శ్రీరాములు, శ్రీ శ్రీ కాకి వెంకటసుబ్బయ్య, శ్రీ బుర్రా సత్యనారాయణ, శ్రీ చళ్ళపిళ్ళ వెంకటేశ్వరశాస్త్రి, శ్రీ భైరవభొట్లగోపాలకృష్ణమూర్తి, కవిగారి శక్తిసామర్థ్యములను, వారి కవితాప్రతిభను ప్రశంసించారు.

శ్రీ తుమ్మలపల్లి శివరావు, శ్రీ మల్లంపల్లి రామలింగేశ్వరశాస్త్రి, శ్రీ కోడూరు శ్రీరాములు, శ్రీ దిట్టకవి రామకృష్ణయ్య ప్రభృతులు కవిగారిని గూర్చి ప్రశంసా పద్యములు చదివారు.

నూతన వస్త్రాలు, పట్టుశాలువ, చందనతాంబూల ఫలములు, నూట పదారు రూపాయలు కవిగారికి బాపూజీ సంఘం తరపున శ్రీ భైరవభొట్ల గోపాలకృష్ణమూర్తిగారు సమర్పించారు.

కవిగారు కృతజ్ఞతను తెలియజేశారు. శ్రీ తుమ్మలపల్లి సాంబశివరావుగారు, శ్రీ కొండాలి బసవయ్య చౌదరిగారు, కవిగారు రచించిన నాటకములలోని కొన్నింటిని ఏకపాత్రాభినయం గావించి సభికులను ఆహ్లాదపరిచిరి.

—....

ఇంగ్లీషు స్థానాన్ని హిందీ ఆక్రమించరాదు

భారత ముస్లింలీగ్ అధ్యక్షుని అభిప్రాయం

చిరుచినాపల్లి, నవం 18

ద్రవిడ మున్నేత్ర కజగం తన ద్రవిడనాడు డిమాండును వదలుకొన నిర్ణయించడాన్ని భారత ముస్లింలీగ్ అధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్ ఆవ్యక్తం చేశారు.

ఇక్కడ గత రాత్రి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ మహ్మద్ ఇస్మాయిల్ భారతదేశ ఐక్యతకు తోడ్పడేందుకు ఇంగ్లీషు దేశ శాస్త్రీయ అభివృద్ధికి తోడ్పడగలదని, ఇంగ్లీషుకు మనదేశంలో తప్పక స్థానం ఉండాలని ఇస్మాయిల్ అన్నారు. ఇంగ్లీషు స్థానానికి హిందీని ప్రవేశపెట్టడాన్ని ముస్లింలీగ్ వ్యతిరేకిస్తుందన్నారు వీరు.

—

'రణభేరి' సంకలన కర్తకు ముఖ్యమంత్రి అభినందనలు

హైదరాబాద్, నవం 18

మరో రాడికల్ నాయకుడి పక్షంలో విజయవంతంగా ప్రతిఘటించడానికి జాతీయ రక్షణ యత్నాలను పటిష్టం చేసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీసంజీవ రెడ్డి నేడిక్కడ ఉద్ఘాటించారు.

అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిన జవాన్లకు ఆయన జోహార్లు అర్పించారు. వందమంది ఆంధ్రరచయితలు వ్రాసిన సమర కవితా సంకలనం "రణభేరి"ని ఆవిష్కరిస్తూ ముఖ్యమంత్రి వైవిధ్యంగా అన్నారు. ఈ ఉత్సవానికి పరిశ్రమల మంత్రి డాక్టర్ యమ్.ఎస్. లక్ష్మీనరస్సయ్య అధ్యక్షత వహించారు. జంటనగరాలలోని ప్రముఖులు కూడా హాజరైనారు.

ఈ "రణభేరి" సంకలనకర్త యువకవి శ్రీ దాశరథి రంగాచార్యను ముఖ్యమంత్రి అభినందిస్తూ, అత్యవసర పరిస్థితిలో కవులునిర్వహించినపాత్రను ప్రశంసించారు.

శ్రీ దాశరథిరంగాచార్యకుముఖ్యమంత్రి శాలువా కప్పారు. శ్రీ బి. వి. గురుమూర్తికూడా ఈ సందర్భంలో ప్రసంగించారు.

జవాన్లకు అంకితం చేయబడిన ఈ కవితా సంకలనాన్ని సికిందరాబాద్ ప్రాంతం కమాండర్ బ్రిగేడియర్ జి. యమ్. సయ్యద్ స్వీకరించారు.

ప్రచురణకర్త శ్రీచంద రాజేశ్వరరావు కవులకు శాలువా అందజేశారు.

శ్రీ యు. సత్యనారాయణ, శశాంక, యమ్. రామిరెడ్డి కావ్యగానం చేశారు.

అంతకుముందు రాధాకృష్ణ, శ్రీరాం జాతీయ పాటలు ఆలాపించారు. ప్రత్యేక ఫిలిం షో కూడా ఏర్పాటు చేయబడినది.

.....

కలకత్తాకు రోదసీ యాత్రికుల ప్రయాణం

భువనేశ్వర్, నవం 18

ఒరిస్సా రాజధానిలో ఒకరోజు గడిపిన తర్వాత సోవియట్ రోదసీ యాత్రికులు ముగ్గురు వాలెంటినా తెరెష్కోవా మేజర్ ఆండియన్ నికోలయేవ్, లెఫ్టినెంట్ కర్నల్ వాలెరి బైకోవ్‌స్కి నేటి ఉదయం కలకత్తాకు వెళ్ళిపోయారు.

శోభకృత్ నామ సం॥ మార్గశీర్ష శు॥ తదియ రా 7-58 మూల తె 4-17 ఉ వ 10-24 మె: 12-11 వరకు రా వ 2-30 మె: 4-17 వరకు (శాలివాహన శకము 28-8-1885) 19-11-1968 మంగళవారము

"సత్త్వమార్గాభిరతి యాత్మతత్త్వదర్శనంబు గావింపఁ దనుఁ దానననుఁడు గాంచు విశ్వమునఁ దానుఁ దన యందు విశ్వమును వసించుటయుఁ జూచుచును ముక్తిఁ జెందియుండు."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

19 నవంబరు 1968

మంగళవారము

రెడ్‌క్రాస్ సంస్థ శతాబ్ద్యుత్సవాలు

—(o)—

ఇది రెడ్‌క్రాస్ సంస్థ శతాబ్ద్యుత్సవ సంవత్సరము; యీ సంవత్సరము రెడ్‌క్రాస్ సంస్థ శతాబ్ద్యుత్సవాలు ప్రపంచ మంతటా పెద్దయెత్తున జరుగనున్నవి. మన దేశములో గూడ రెడ్‌క్రాస్ సంస్థ శతాబ్ద్యుత్సవాలను సముచితముగా జరుపడానికి సన్నాహాలు జరుగుచున్నవి. ప్రపంచములోని అన్ని దేశాల ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాత్రాన్ని, స్నేహాన్ని పెంపొందింప జేసెడి అంతర్జాతీయ సంస్థ రెడ్‌క్రాస్; రెడ్‌క్రాస్ సంస్థకు రాజకీయాలతోగాని, కూటములతో గాని, ముఠాలతో గాని సంబంధములేదు; ఒకరిని మరొకరు ద్వేషించుకొనే తత్వాలకు అతీతమైన మానవ సేవా సంస్థ రెడ్‌క్రాస్. యుద్ధబాధితులను, క్షతగాత్రులను, ప్రకృతి వైపరీత్యాల పాలైన వారిని అన్ని వేళలా ఆదుకొనెడి మహోన్నతమయిన మానవతా ఆశయాలు గల సంస్థ రెడ్‌క్రాస్. రాజకీయాలతో, కూటములతో, యుద్ధ ప్రయత్నాలతో సంక్షుభితమైన యీ ప్రపంచములో రెడ్‌క్రాస్ వంటి సంస్థలు మానవత్వానికి కరుణకు, కార్పణ్యానికి జాలికి, ప్రేమకు మచ్చుతునకలుగా ఆశాకిరణాలుగా నిలచి యున్నవని చెప్పవలెను.

ఇప్పటికి సరిగా నూరు సంవత్సరాల క్రిందట అనగా 1863 వ సంవత్సరము అక్టోబరు నెలలో రెడ్‌క్రాస్ సంస్థ అవతరించినది. రెడ్‌క్రాస్ సంస్థ అవతరణకు మూలకారకుడు స్విట్జర్లాండు దేశానికిచెందిన హెన్రీడ్యూనంట్ అనే యువకుడు. హెన్రీ డ్యూనంట్ వృత్తిరీత్యా వ్యాపారస్తుడు. హెన్రీ డ్యూనంటు వ్యాపార అవసరములతోనే ఒకసారి యూరపు యుద్ధరంగానికి వెళ్ళవలసి వచ్చినది. యుద్ధరంగములోని బీభత్స దృశ్యాలు, తలలు, కాళ్లు, చేతులు తెగిపడిన మానవ దృశ్యాలు, రక్తప్రవాహాలు హెన్రీ డ్యూనంటు హృదయాన్ని కలచి వేసినవి; తత్ఫలితముగా యుద్ధ రంగములోని క్షత గాత్రులకు సహాయక కార్యక్రమాలు ప్రారంభమైనవి. హెన్రీ డ్యూనంటు సానుభూతి కార్యక్రమాలు అంతటితో ఆగలేదు. తనకు సహాయముగా మరి ముగ్గురు నలుగురిని సమకూర్చుకొని దీనజనులకు దిక్కుగా ఉండడానికి శాశ్వతమయిన రెడ్‌క్రాస్ సంస్థకు జెనీవా నగరమున 1863 లో హెన్రీ డ్యూనంటు రూపకల్పన చేసినాడు. 1863 లో జెనీవా సమావేశములో పాల్గొన్నది 16 దేశాల ప్రతినిధులు మాత్రమే. ఈరోజు తొంబది దేశాల ప్రతినిధులు రెడ్‌క్రాస్ సంస్థ శతాబ్ద్యుత్సవాలను జరుపుకొంటున్నారు; రెడ్‌క్రాస్ సంస్థ అంతర్జాతీయ విస్తరణను గురించి, ప్రాముఖ్యతను గురించి చెప్పడానికి యిది మంచి ఉదాహరణ.

భారతదేశములో రెడ్‌క్రాసు సంస్థ 1920 వ సంవత్సరములో స్థాపించబడినది. దాదాపు 30 లక్షల మంది సభ్యులతో భారత రెడ్‌క్రాసు సంస్థ దేశమంతటా మొత్తము 450 శాఖలను కలిగి ఉన్నది. కేవలము యుద్ధరంగములోనేగాక కరువు కాటకాల సమయములో, భూకంపాలు సంభవించినపుడు, వరదలు ముంచుకొచ్చి ప్రజలు నిరాశ్రయులైనప్పుడుగూడ భారత రెడ్‌క్రాస్ సంస్థ ప్రజలను ఆదుకొంటున్నది. రెడ్‌క్రాసు సంస్థ మహోత్కృష్టమైన, ఉన్నతమైన లక్ష్యాలు, ఆశయాలుగల సంస్థ; రెడ్‌క్రాస్ సంస్థ అత్యావశ్యకమయిన సంస్థ. రెడ్‌క్రాసుసంస్థ జరుపుచున్న ప్రశంసనీయమైన కృషికి మనము అభినందనలను తెలుపవలసి యున్నది. శతాబ్ద్యుత్సవాల సందర్భమున యీ నెలలో రెడ్‌క్రాసు సంస్థలో సభ్యులను చేర్పించడానికి, నిధులను సమకూర్చడానికి గట్టిప్రయత్నాలు జరుగుచున్నవి. ప్రజలు రెడ్‌క్రాసు సంస్థలో అత్యధిక సంఖ్యలో సభ్యులుగా చేరి, విరివిగా విరాళాలనిచ్చి తమ కారుణ్య దృష్టిని చాటుకొనగలరని విశ్వసించుచున్నాము.

....—

టర్కీలో జనరల్ ఎన్నికలు

9మంది మృతి, పలువురికి గాయాలు

ఇస్తాంబుల్, నవంబరు 18

టర్కీలో నిన్న దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికలలో చెలరేగిన ఘర్షణలందు 9 మంది చనిపోయారు. పలువురు గాయపడినారు.

ఉత్తర టర్కీలోని గిరుసన్ రాష్ట్రములోగల నెఫ్సి ఇనాక్లి గ్రామంలో ఓటువేయడానికి వెళ్లుతున్న నల్గురిని జస్టిస్ పార్టీ అనుయాయి ఒకరు కాల్చిచంపారు.

ఈ ఎన్నికలలో టర్కీ ప్రధాని నాయకత్వంలోగల రిపబ్లికన్ పీపుల్స్ పార్టీ మరియు జస్టిస్ పార్టీ పోటీ పడుతున్నాయి.

—....

మెటుపల్లి పద్మశాలీ సంఘం ఎన్నికలు

మెటుపల్లి, నవం 17

మెటుపల్లి పద్మశాలీ సంఘము ఎన్నికలు యేకగ్రీవముగా జరిగినవి. అధ్యక్షులు గంగులసాయన్న ఉపాధ్యక్షులు అంగరి చిన్నరాజయ్య, కార్యదర్శి పోతు చిన్నయ్య, ఉపకార్యదర్శి మరియు కోశాధికారి సంబాలి చిన్నయ్య మరియు సభ్యులు గుంట్కు సి. గంగారాము. కటుకము చిన్నలక్ష్మయ్య, రాంపెల్లి గంగారాము రాంపెల్లి పెద్ద భూమయ్య మామిడాల శివరాజము, గంగుల పెద్ద భూమయ్య, బేతి రాజారాము యెన్నికయినారు. మరియు మార్కండేయ ప్రతిష్ఠాపనగురించి కూడ 30 మంది సభ్యులను యెన్నుకొనవైనది.

—....

హెచ్.ఎస్.సి. పరీక్షలకు ఫీజులు పంపాల్సిన గడువు తేదీలు

హైదరాబాద్, నవం 18

వచ్చే మార్చిలలో జరిగే హెచ్.ఎస్.సి. పరీక్షలకుహాజరుకాగోరేవిద్యార్థులు పాఠశాలల్లో చదువుతున్న వారయితే నవంబరు 25లోగా దరఖాస్తులు చలాన్లతోపాటుపంపాలి. ప్రయివేట్ అభ్యర్థులయితే లేటు ఫీజులేకుండా డిసెంబరు 30 లోగాను లేటుఫీజుతో జనవరి 6 వరకూ దరఖాస్తులు పంపవచ్చు.

చాచా నెహ్రూ జయంత్యుత్సవాలు

భారతీయ కళాసమితి

భారతీయకళాసమితి ఆధ్వర్యమున "కారవాన్"లో సమితి సెక్రటరీఇంటి వద్దను, ఇసామియాబజారులోని "సర్వోదయ" ఆఫీసునందును, ప్రధాని శ్రీ నెహ్రూ జన్మదినోత్సవమును పురస్కరించుకొని బాలల దినోత్సవమును జరిపిరి. నెహ్రూ జీవిత విశేషములను గురించి పలువురు ప్రసంగించిన తర్వాత బాల బాలికలకు పాటలపోటీలను నిర్వహించి, కారవాన్‌లో శ్రీ ఆర్. వి. ఆర్. శర్మ విజేతలయిన రాజేశ్వరరావు, అమర జ్యోతికి బహుమతులు బహుకరించిరి. సర్వోదయ ఆఫీసునందు శ్రీ వై. వి. లాడేద్వారా విజేతలైన చిరంజీవులు రాజేశ్వరి, లలితలకుబహుమతులొసంగబడెను.

వనపర్తి

స్థానిక నూతన ప్రాథమిక పాఠశాలలో యీనెల 14 వ తేదీన బాలల దినోత్సవము వైభవంగా జరుపబడింది. ఉదయము 6 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభాతఫేరి తీశారు. 8 గంటలకు జండావందనము జరిగింది. జండావందనానంతరము జరిగిన సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. జగన్నాథరెడ్డి అధ్యక్షత వహించారు. ఆర్. టి. సి. డిపో ఇనస్పెక్టర్ శ్రీ నారాయణరావు, స్థానిక అడ్వొకేట్ శ్రీ వి. బాల్‌రెడ్డి ఉపన్యసిస్తూ ప్రాథమిక పాఠశాలకు భవనంలేని కొరతను ప్రస్తావించి ప్రభుత్వము, ప్రజలుఆట్టి కొరతను తీర్చాలని కోరారు. శ్రీ నారాయణరావు యీ సందర్భములో 50 రూపాయల విరాళం గూడ ప్రకటించారు. 10 గంటలకు మధ్యాహ్న భోజన పథకానికి ప్రారంభోత్సవము జరుపబడింది. సాయంత్రం మూడు గంటలనుండి ఆటలపోటీలు నిర్వహింపబడినవి.

రవీంద్ర కె. జి.

రవీంద్ర కె. జి. ప్రాథమిక పాఠశాల (ఇంగ్లీషు మీడియం)లో గూడ బాలల దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహింపబడినవి. ఉదయము 9 గంటలకు ప్రార్థన జరిగింది. ఆతర్వాత 2 గంటలపాటు ఆటల పోటీలు నిర్వహింపబడ్డాయి. 7-8 సంవత్సరాల విద్యార్థుల ఆటపాటలు తలిదండ్రులకెంతో ఆనందాన్ని కలిగించాయి. అంత్యమున బిస్కెట్లు పంచబడినవి.

యమ్మిగనూరు

ఇక్కడ బాలబాలికల దినోత్సవము వైభవంగా జరిగినది. ఉదయము శ్రీ కె. ఆర్. హనుమంతరెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించిరి. సాయంకాలము జరిగిన బహిరంగసభకు శ్రీ కె. ఆర్. హనుమంతరెడ్డి అధ్యక్షత వహించిరి. శ్రీ బి. గురురాజారావు యమ్. శిద్దయ్య శ్రీ జి. యం. గంగణ్ణ శరభయ్య శ్రీ నెహ్రూ జీవిత విషయమై ఉపన్యసించారు. బాల బాలికలకు బహుమతులు పంచిపెట్టిరి.

పచ్చాల నడ్డూడ

ఆర్మూర్ తాలూకాలో గల పచ్చాల నడ్డూడ ప్రాథమిక పాఠశాల బాలబాలికలచే 14 వ నవంబరున ప్రధాని శ్రీ పండిత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భమునబాలల దినోత్సవము అతివైభవముగా జరుపబడినది.

ఈ సందర్భమున పాఠశాలయందు పండిత నెహ్రూ పటమునకు ప్రభుత్వ యూనాని దవాఖానా డాక్టర్ శ్రీ అమీర్ మహమూద్ అలీ పూలమాల వేసిరి. సభకు శ్రీ అమీర్ మహమూద్ అలీ అధ్యక్షత వహించిరి. శ్రీ జి. నారాయణ రెడ్డి ప్రధానోపాధ్యాయులు బాలల పండుమును గూర్చి ఉపన్యసించిరి. ఈ సందర్భమున గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ టి. బ్రహ్మయ్య మరియు శ్రీ యమ్. గంగాధర్ సహ ఉపాధ్యాయులు శిశు సంక్షేమము గురించి మాట్లాడారు. శ్రీ మీర్ మహమూద్ అలీ తమ అధ్యక్షోపన్యాసములో భారత దేశము ఒక యంత్రము, దాని భాగములు పిల్లలు కనుక శిశుసంక్షేమమే దేశాభివృద్ధికాగలదు. పిల్లల సంక్షేమమునకు వారి తలిదండ్రులపైన యెక్కువ బాధ్యత ఉండును. పిల్లలకు మంచి అలవాట్లు కలిగించుటకు పాఠశాలకంటె యిండ్లయందే ఎక్కువ అవకాశ ముండునని అన్నారు. తర్వాత బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టబడెను. మధ్యాహ్నము శ్రీ జి. నారాయణ రెడ్డి ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యమున బాలబాలికల ఆటలపోటీలు జరిగెను. ఆటలలో గెలుపొందినవారికి శ్రీజ్ఞానేశ్వర్ రావు పట్వారి బహుమతులుపంచిపెట్టిరి. తర్వాత శ్రీ యమ్. గంగాధర్ కృతజ్ఞతలతో సభ ముగిసినది.

ఇబ్రాహీం పట్నం

స్థానిక జూనియర్ బేసిక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులచే బాలల దినోత్సవం సందర్భంలో ఉదయం ప్రభాతఫేరీ భారీ యెత్తున జరుపబడినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సింగరాచార్యులచే పతాకావిష్కరణ జరుపబడినది. శ్రీ నెహ్రూ పటమునకు హారతి ఇవ్వనయినది. తర్వాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీయుత రాధాకృష్ణమూర్తి పాఠశాలల ఇనస్పెక్టరు అధ్యక్షతన జరిగినవి. శ్రీ మూర్తి మాట్లాడుతూ ప్రతిబాలుడు మహాను భావుల జీవిత చరిత్రలు చదివి తమ జీవిత విధానములో మార్పులు కలుగజేసుకొని ఆదర్శవంతులు కావలయునని సందేశమిచ్చిరి. వివిధ పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతి ప్రదానము గావించబడినది. ప్రభాతఫేరి సమయమున రక్షణ నిధికి డబ్బు వసూలు చేసినారు. ప్రధానోపాధ్యాయునికృతజ్ఞతాభివందనములతోసమావేశము ముగిసినది.

భారత్‌నగర్

భారత్‌నగర్, డబీర్‌పురలో భారత బాలభక్త సమాజము తరఫున "బాలల దినోత్సవము" వైభవముగా జరుపబడినది. ఈ సందర్భములో పతాకావిష్కరణ మరియు ఆటల పోటీలు నిర్వహించబడినవి. పురపాలక సంఘ స్టాండింగ్ చైర్మన్ శ్రీ పి. రాజారాం యీ ఉత్సవానికధ్యక్షత వహించారు. శ్రీ కాశీరాం (పురపాలక సంఘ సభ్యులు), శ్రీ కె. రంగయ్య మాస్టరు మరి ఇతర బాలబాలికలు నెహ్రూను గూర్చియు వారికి బాలబాలికలయెడగల ప్రేమానురాగమును గూర్చియు ఉపన్యసించినారు. తదుపరి వివిధ పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులొసంగబడినవి.

వెంకట్రావు స్మారక మిడిల్ స్కూల్

వెంకట్ రావు మెమోరియల్ మిడిల్ స్కూలులో బాలల దినోత్సవానికి దేవాదాయ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి, ముఖ్యఅతిథి నామా హైస్కూల్ హెడ్మాష్టరు శ్రీ ఎ. ఎస్. రావు విచ్చేశారు. స్కూల్ కమిటి సభ్యుడు వెంకటస్వామి ప్రధానోపాధ్యాయుడు జి. కె. మూర్తి వారికి పూలమాలలను వేసి ఆహ్వానించిరి. తర్వాత శ్రీమతి సదాలక్ష్మి నెహ్రూ చిరకాలము ఆరోగ్యాభివృద్ధితో వర్ధిల్లాలనే భావనకు సూచనగా రెండు పావురాలను పైకి వదలినారు. మంత్రిణి అధ్యక్షతన సభ జరుపబడినది. సభయందు బాలుర దినోత్సవము గురించి ఉపాధ్యాయులు మాట్లాడిన పిదప ఎ. ఎస్. రావు ప్రసంగించిరి. శ్రీమతి సదాలక్ష్మి తమఅధ్యక్షోపన్యాసమందు పిల్లలు ఏ విధముగా మంచిఅలవాట్లను అలవరచుకొనవలసినదీ బాగుగా పిల్లలకు తెలియువట్లు చెప్పిరి.

వనస్పతి ధరల తగ్గింపు

న్యూఢిల్లీ, నవం 18

కిందటి జూన్ నెలలో దేశములో నాలుగు మండలాలలోనూ వనస్పతి గరిష్ఠధరలను తిరిగి నిర్ణయించినతర్వాత కొన్ని మండలాలలో, వాటిలో ముడి నూనెల ధరలుపెరిగినందువల్ల కిందటి కొన్ని నెలలలోనూ వొకటి, రెండు సందర్భాలలో వనస్పతిధరలు కొద్దిగా పెరిగాయని, ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన పంచదార, వనస్పతి డైరెక్టర్ కార్యాలయం ఈ రోజున యిక్కడ జారీ చేసిన వొక పత్రికాప్రకటనలో పేర్కొని. ఇప్పుడు వేరుశెనగ పంటకాలం రావటం, దాని ఫలితంగా నూనె ధరలు తగ్గుటముతో, నూర్పు, దక్షిణమండలాలలో వనస్పతి గరిష్ఠ ధరలను టన్నుకు రూ. 100/- లేదా ఒక కె. జి. కి 10 న. పైసలు తగ్గించారు.

ఈవిధంగా ధరలను తగ్గించినందున వేర్సేగు బరువులుగల వనస్పతి టిన్నుల చిల్లర ధరలు "బి" మండలంలో(దక్షిణ మండలం) అమ్మకపు పన్ను, యితర పన్నులు ఏవైనావుంటే అవిగాకుండా) ఎలా వుండేదీ ఈ క్రింద చూపబడింది:

	"బి"మండలం (దక్షిణ మండలం)
16.5 కె. జి. టిన్ను	రూ॥ 46.53
4.0 కె. జి. టిన్ను	రూ॥ 12.80
2.0 కె. జి. టిన్ను	రూ॥ 6.70
విడిగా 1 కిలో వనస్పతి	రూ॥ 2.82

....—....

వాల్కాట్ వ్యవహారముపై లోకసభ చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 18

సెప్టెంబరు 26వ తేదీన సర్దార్ జంగ్ విమానాశ్రయం నుండి డేనియల్ వాల్కాట్ తప్పించుకొని పోవడము గూర్చి నాథ్‌పాయ్ (పి. ఎస్. పి.) ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని లోకసభ రేపు సాయంత్రం నాలుగు గంటలకు చర్చిస్తుంది.

—

పాకిస్తాన్ గూఢచారి చర్యలు

చర్చ జరుపాలని రాజ్యసభలో డిమాండ్

న్యూఢిల్లీ, నవం 18

భారతదేశములో పాకిస్తాన్ గూఢచారి కార్యకలాపాల గూర్చి చర్చ జరుగాలని నేడు రాజ్యసభలో ప్రతిపక్షాల సభ్యులు పట్టుబట్టారు.

ప్రశ్నల సమయం తర్వాత ఎం. డి. మణి (ఇండి) పాకిస్తానీ గూఢచారి కార్యకలాపాలపై రెండు గంటలు చర్చ జరుగాలని కోరారు, దేశ రక్షణ వ్యవహారాలకు సంబంధించిన రికార్డులు వెల్లడి కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

జనసంఘ గూర్చినాయకుడు ఎ. బి. వాజ్‌పాయ్ పాకిస్థానీ గూఢచారి చర్యలపై ప్రభుత్వం సుదీర్ఘ ప్రకటన చేయాలని కోరారు.

బగ్దాద్‌లో తిరుగుబాటు

ఆరిఫ్ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు

టెల్ ఎవివ్, నవం 18

సోషలిస్టు బాత్ పార్టీ ఇరాక్‌లో అధికారమందున్నప్పుడు కీలక వ్యక్తిగా వ్యవహరించిన ఫీల్డు మార్షల్ అబ్దుల్ సలామ్ ఆరిఫ్ నేడు అధికారాన్ని హస్తగతం చేసుకున్నాడు, ఈతనికి సైన్యం పూర్తిగా మద్దతు ఇస్తున్నది.

బగ్దాద్ రేడియో ప్రసిడెంటు ఆరిఫ్ పక్షాన రక్తపాతంలేని విప్లవం జరిగినటుల నేడు ప్రకటించింది.

బగ్దాద్‌లో ఏర్పడిన నూతన ప్రభుత్వం పూర్వ ఉపప్రధాని అలిసాల్హైపాదు ఏర్పరచిన నేషనల్ గార్డు దళాన్ని ఆయుధాల అప్పగించి వేయవలసినదిగా ఆదేశించిది.

బగ్దాద్ పట్టణంలో కర్ఫ్యూ విధించబడినది. ఇరాక్‌లో అధికారమందున్న బాత్‌పార్టీలో చీలికలు వచ్చిన ఐదు రోజుల తర్వాత ఈ తిరుగుబాటు అస్తిత్వంలోకి వచ్చింది.

ఇరాక్ డిప్యూటీ సుప్రీం కమాండరుగా జనరల్ అబ్దుల్ జబార్ పేరు ప్రకటింపబడినది. క్రొత్త రెవల్యూషనరీ కౌన్సిల్‌లో ప్రెసిడెంట్ డిప్యూటీ సుప్రీం కమాండర్, డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, డివిజనల్ కమాండర్స్ ఉంటారు. విశ్వాసపాత్రులగు ప్రముఖ పౌరులతో కూడిన ఒక సలహా కమిటీ ఈ కౌన్సిల్‌కు అనుబంధంగా వేయబడినది.

కైరో రేడియో ప్రకటన

బగ్దాద్‌లోని క్రొత్త తిరుగుబాటును ఐక్యఅరబ్ రిపబ్లికు బలపరుస్తున్నటుల కైరో రేడియో నేటి ఉదయం వెల్లడించిది. ఈ ప్రకటనను ఒక కైరో రేడియో మాత్రమేకాక వాయిస్ ఆఫ్ అరబ్స్ గూడా చేసింది.

గవర్నర్ శ్రీనగేశ్ లండన్ పయనం

వైద్యచికిత్స పొందేనిమిత్తం

హైదరాబాదు, నవం 19

వైద్యచికిత్స పొందేనిమిత్తం బొంబాయి మీదుగా లండన్‌కు రాష్ట్ర గవర్నర్‌జనరల్ శ్రీనగేశ్ నేడిక్కడినుండి బయలుదేరివెళ్ళారు. వెలోజులపాటు ఆయన అక్కడ ఉంటారు.

నేడిక్కడి కలక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి గవర్నర్ సేవలను ప్రస్తుతిస్తూ, సత్వరమే ఆరోగ్యం చేకూరి నగరానికి తిరిగి రావాలన్న ఆకాంక్షను వ్యక్తపరిచారు.

—....

నేడే తాత్కాలిక మేస్త్రీల నిరాహారసమ్మె

హైదరాబాదు, నవం 18

తమ కోరికలు సాధించుకోడానికి గాను సోమయాజిగూడాలోని పి. డబ్ల్యు. డి. చీఫ్ ఇంజనీరు కార్యాలయం ఎదుట నవంబరు 19 నుండి 24 గంటలపాటు నిరాహార సమ్మెను కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక మేస్త్రీల సంఘం సభ్యులను ఆదేశించినది.

—....

రు. ఆరున్నర లక్షల బంగారం పట్టుబడి

బొంబాయి, నవం 18

ఉత్తర బొంబాయిలోని మహిమ్ కాజ్‌వేవద్ద ఐదుగురు వ్యక్తుల నుండి ఆరున్నర లక్షల రూపాయల విలువగల బంగారాన్ని పోలీసులు స్వాధీనపరచుకున్నారు. వీరివద్ద కొంత భారతకరెన్సీ గూడా పట్టుబడినదట.

ఇండియా-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు

ప్రభుత్వం తగు రక్షణ ఏర్పాట్లు చేస్తున్నదని శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవం 18

ఇండియా - పాకిస్తాన్ సరిహద్దు ముఖ్యంగా తూర్పుపాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల రక్షణకు భారత ప్రభుత్వం చేయగలిగిన ఏర్పాట్లు చేస్తున్నదని నేడు లోకసభలో విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు.

పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో తన సైన్యాలను భారీగా కేంద్రీకరిస్తున్నదని పాకిస్తానీలు సరిహద్దులోని భారత ప్రాంతాలపై దాడుల జరుపుతున్నారని కావున భారత ప్రభుత్వం ఈ ప్రదేశాల ప్రజల ఇబ్బందుల నివారణకు తగు ఏర్పాట్లు చేస్తున్నదో తెలుసుకొనగోరుతున్నామని డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వి తదితరులు ప్రశ్నించారు.

పశ్చిమ పాకిస్తాన్‌తో భారతదేశానికిగల సరిహద్దు ప్రదేశములందు పేర్కొనదగిన సంఘటనలేవీ జరుగలేదని ఈ వైపుగల గుజరాత్, రాజస్థాన్, పంజాబ్ సరిహద్దులు ప్రశాంతంగానే ఉన్నాయని అస్సాం, త్రిపురా, పశ్చిమ బెంగాల్ సరిహద్దులందు మాత్రమే పాకిస్తాన్ వైపునుండి సరిహద్దు ఉల్లంఘనలు జరుగుతున్నాయని శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు.

—....

శ్రీ గుంటక నర్సయ్య పంతులు షష్టిపూర్త్యుత్సవం

హైదరాబాద్, నవం 18

చేనేతోద్యమ పితామహుడు శ్రీగుంటక నర్సయ్య పంతులుగారి షష్టిపూర్తి మహోత్సవం నిన్న ఉదయం పదిగంటలకు పద్మశాలీభవన్‌లో మంగళవాద్యములతో, వేదమంత్రపఠనంతో ఆరంభమైంది. కన్నులపండుగగా అలంకరింపబడిన వేదికపై శ్రీ నర్సయ్య దంపతులు ఉపవిష్టులై యుండగా బ్రాహ్మణులు వేదాశీర్వాదము చేశారు. దాదాపు యాభయి సంస్థల తరపున వారికి పూలమాలలు సమర్పించారు. శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ, వారికి షష్టిపూర్తి సంఘం తరపున పూలమాలువేసి, నూతన వస్త్రాలు సమర్పించారు. తెలంగాణాలోని వివిధ జిల్లాల చేనేత నాయకులు ఆయాజిల్లా చేనేత పారిశ్రామికుల తరపున శ్రీ నర్సయ్యగారికి పుష్పమాలలు సమర్పించారు.

తెలంగాణా ప్రాంతమంతటినుండే కాక, పూనా, బొంబాయి మొదలగు యితర ప్రాంతములనుండి సర్కారు, రాయలసీమ జిల్లాల నుండి కూడ, దాదాపు మూడువందలమంది అభిమానులు, చేనేత ప్రముఖులు ఉత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ కేశవతీర్థ స్వాములవారు ఈ సందర్భములో పంపిన శుభసందేశాన్ని శ్రీ పి. వి. రామనర్సయ్య చదివారు.

శతావధాని శ్రీ సుబ్బన్న కవి, శ్రీ పొట్లబత్తిని సత్యనారాయణకవిగారు అభినందన పద్యాలు చదివారు.

శ్రీ పి. కనకయ్య పంతులుగారు అభినందన పత్రం చదివారు.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఉపన్యసిస్తూ శ్రీ నరసయ్య పంతులుగారు చేనేత ఉద్యమానికి ఏ విధంగా మార్గదర్శకులైనదీ వివరిస్తూ, వారి జీవిత చరిత్రఅంటే, చేనేత ఉద్యమచరిత్రయే నన్నారు. వారి

హౌరాకు వెళ్లే ఎక్స్‌ప్రెస్‌కు స్వల్ప ప్రమాదం

పాట్నా, నవం 18

గయ సమీపంలోగల కాస్తా రైల్వే స్టేషన్‌వద్ద ఖాళీగాఉన్న వాగెన్‌లకు హౌరాకు వెళ్ళే 10 డౌన్ ఎక్స్‌ప్రెస్ గుద్దుకొనినది. ఈ ప్రమాదములో ఎట్టి ప్రాణహానీ జరుగలేదు కాని రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది.

సినిమా ఫర్నిచర్ అమ్మకం

అధునాతన పరికరములతో తయారు చేయబడి,ఉపయోగించినప్పటికిని మంచి స్థితిలోవున్న హైక్లాస్‌సినిమాఫర్నిచర్ సినిమాలకు మంచి అవకాశం.

సంప్రదించండి

S. V. J's రేడియో అండ్ ఎలక్ట్రికల్స్

ఆబిడ్‌రోడ్, హైదరాబాద్

ఫోన్: 35456

(A. A)



హైదరాబాద్-ఎ

బుధవారం నవంబరు 20

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం. కార్యక్రమవివరణ 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని:శ్రీరంగ గద్యతరంగాలు, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం సుగుణములే-చక్రవాకం [గూపకం] త్యాగరాజ రామాభిరామ-ధన్యాసి-దేశాది త్యాగరాజ భోగీంద్ర-కుంత వరాళి (జంపె) స్వాతితిరునాళ్, 7-45 కమలాబాయ్ పోతేదార్: ఖయాల్, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గీతాలు, 8-30 వి. ఆర్. ధనం 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు నక్షత్రములు ప్రసంగం: వసంతరావు వెంకటరావు. 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము, 1-30 కమలాబాయ్ పోతేదార్:ఖయాల్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 కన్నడ పాఠకులకు, 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్ బాగ్లీకా లోక సాహిత్య ప్రసంగం (హిందీ), డా॥ రామ్‌నిరంజన్ పాండే. 8-00 నవీనరావు నాటక రచన: వి. సహజానంద, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 లలిత సంగీతము: ఆర్. జానకీదేవి, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఎ.కె. సేన్ ప్రసంగం [ఢిల్లీనుండిరిలే], 9-45 మేరా బచ్చా టాగూర్ నాటికకు హిందీ అనుసరణ: మదనమోహన్ ప్రసాద్, 10-15 కమలాబాయ్ పోతేదార్: ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

హైద్రాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు (హైదరాబాదు మాతమే)

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-10 రామాయణ కథ (3వ భాగము), 2-00 వాతావరణ సూచన, ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం దినమణి-హరికాంభోజి (ఆది) త్యాగరాజ అపరాధము-లతాంగి (ఆది) పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ మాధవ మామవ తరంగం నీలాంబరి (ఆది), 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 9-45 సంగీతామృతం టి. కె. జయరామఅయ్యర్: వయోలిన్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(857.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: (హైదరాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము కదంబ కార్యక్రమము, 7-30 టి. నాగమ్మ, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గీతాలు, (హైదరాబాదు నుండి రిలే), 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు, (హైదరాబాద్ నుండి రిలే), 12-10 భారతదేశం: చైనాభూతం, 12-20 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-30 ఫిల్మ్ సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, ప్రబోధ గీతం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము తెప్పుకోదగ్గి వార్తలు 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-45 రోష్‌నీ నాటిక హిందీ రచన, తూము వెంకటేశ్వరరావు, 8-00 నాటిక [హైదరాబాద్ నుండి రిలే] 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 వాద్యబృందం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15, భారత్-చైనాభూతం, 9-25 మణిమాల, 9-30 ఎ.కె. సేన్. ప్రసంగం (ఢిల్లీ నుండి రిలే), 9-45 లలిత సంగీతము: వి. సరళ, 10-00 టి. నాగమ్మ, 10-30 ఆం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

కమ్యూనిస్టు చైనాలో సైనికాధికారుల ఏరివేత

పెరుగుతున్న అసంతృప్తిని తట్టుకోవడానికి పాలకుల ప్రయత్నాలు

తైపె, నవం 18

చైనా కమ్యూనిస్టు సైనిక దళాల అధికార్లలో కనీసం 15 శాతం మంది తొలగింపబడినారు. వీరిలో ముఖ్యాతి ముఖ్యులున్నారని టోమిన్‌టాంగ్ వర్గాలు తెలుపుతున్నాయి.

తొలగింపబడిన ఈ సైనిక అధికార్లలో పెంగ్‌టేహై రక్షణ మంత్రి హంగ్ హెచెంగ్ చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ టాన్ చెంగ్ సైనిక ప్రధాన రాజకీయాధికారి హంగ్‌షుని జనరల్ లాగిస్టిక్ కమాండ్ చీఫ్ ఉన్నారు. వీరుకాక సైనిక దళాల అధికార్లు వందలాది అవిశ్వాస పాత్రంగా వ్యవహరించుతున్నారని శిక్షింపబడినారు.

చైనాలో ఆర్థిక దుస్థితి రోజు రోజుకూ పెరిగిపోతున్నదని గత సంవత్సరం ఆర్థిక వ్యవహారాల నల్లగు ఉపమంత్రులు రాజీనామా ఇచ్చారని, రస్యా ఇస్తున్న సహాయం తగ్గడం సహజంగా వచ్చిన ప్రకృతి విపర్యాసాల వల్ల చైనాలో వ్యవసాయం పరిశ్రమలు గూడా బాగా దెబ్బతిన్నాయని వార్తలు అడుతున్నాయి. 1961 నుండి కమ్యూనిస్టు చైనా 60 మిలియన్ టన్నుల ధాన్యాన్ని కొనుక్కొన్నది.

విదేశీ విద్యార్థుల సలహాదారుల సమావేశం

భారతీయ సాంస్కృతిక సంబంధాలమండలిచే యేర్పాటు

న్యూఢిల్లీ, నవం 18

భారతీయ విశ్వవిద్యాలయాలలోని విదేశీ విద్యార్థుల సలహాదారుల సమావేశాన్ని న్యూఢిల్లీలో ఈ నెల 19, మంగళవారంనాడు భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి ఏర్పాటు చేసింది.

ఢిల్లీవిశ్వవిద్యాలయఉపాధ్యక్షుడు, భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి ఉపాధ్యక్షుడు అయిన డాక్టరు సి.డి. దేశముఖ, ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈసమావేశానికి సుమారు 15మంది సలహాదారులు హాజరవుతారు. వీరే గాకుండా, కేంద్ర విద్యాశాఖ, విదేశీ వ్యవహారాలశాఖ, ఆర్థికశాఖ, ఆరోగ్య శాఖ, వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాలశాఖ-ఈ శాఖల ప్రతినిధులు గూడా దీనికి హాజరుకాగలరు.

భారతదేశంలో విద్యా పఠనము చేస్తున్న విదేశీ విద్యార్థుల సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

కొలంబో ప్రతిపాదనలు

చైనాను ఆమోదింపచేయడానికి కృషి జరుగుతున్నదా? అని ప్రశ్న

న్యూఢిల్లీ, నవం 18

భారతదేశం వలెనే చైనా గూడా కొలంబో ప్రతిపాదనల ఎట్టి మినహాయింపులు లేకుండా అంగీకరించేలా చేయుటకు కొలంబో రాజ్యాలు ఏమయినా ప్రయత్నం చేస్తున్నదీ లేనిదీ భారత ప్రభుత్వానికి ఏమీ తెలియదని విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి లక్ష్మీ మీనన్ నేడు లోకసభలో తెలిపారు.

యశ్‌పాల్ సింగ్ మరో నలుబదిమంది వేసిన ప్రశ్నలకు సమాధానము ఇస్తూ శ్రీమతి మీనన్ పైవిధంగా తెలిపారు.

యువజన కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరం

మేడ్చల్‌లో జరపడానికినిర్ణయం

హైదరాబాద్, నవం 18

యువజన కాంగ్రెసువారు నిర్వహించే హైద్రాబాద్ జిల్లా సదస్సుకు మరియు యువజన కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరానికి డైరెక్టరుగా ఉండటానికి ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి అంగీకరించారు.

హైదరాబాద్ జిల్లాలోని మేడ్చల్‌లో నవంబరు ఆఖరువారంలోగానీ లేదా డిసెంబరు తొలి వారంలోగానీ ఈ సదస్సు జరపనున్నట్లు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రభాకరరెడ్డి తెల్పారు. ఈ శిక్షణ శిబిరంలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రముఖ కాంగ్రెసు నాయకులు, మంత్రివర్గసభ్యులు ప్రసంగిస్తారు.

నేపాల్‌కు రోదసీ యాత్రికుల ప్రయాణం

కలకత్తా, నవం 18

ముగ్గురు రోదసీ యాత్రికులు వాలెంటినా తెరష్కోవా మేజర్ ఆండ్రియన్ నికోలయేవ్ లెఫ్టినెంట్ కర్నల్ బైకోవ్‌స్కి రేపు ఖాట్మాండు వెళ్ళుతున్నారు. నవంబరు 21 వ తేదీన వీరు ఇక్కడికి వచ్చిన తర్వాత కలకత్తా నగరాన్ని సందర్శిస్తారు.

కమ్యూనిస్టు చైనా సైనికులలో తిరుగుబాటు

తైపె, నవంబరు 18

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రములో హైఫెంగ్ గ్రామ వద్ద ఉంచబడిన కమ్యూనిస్టు సైనికులు ఈమధ్య తిరుగుబాటుచేసి ఇరువదిమంది ఆఫీసర్లను సహ సైనికులను చంపి వేశారు. ఈ సైనికులలో అసంతృప్తి చెలరేగి పెకింగ్ ప్రభుత్వ విధానాలపట్ల అసంతృప్తిని వ్యక్తం చేసే లేఖలతమ కుటుంబాలకు వ్రాసుకొన్నారని వినిపైన సైనికులను శిక్షింపప్రయత్నించగా ఈ తిరుగుబాటు జరిగిందని చెప్పబడుతున్నది.

నవంబరు 20న నగరంలోని గుడిసెవారల ఊరేగింపు

హైదరాబాద్, నవం 18

మున్సిపల్ కార్పొరేషన్ ఇటీవల నగరంలోని గుడిసె వారలకు బదిలీ నోటీసులు ఇచ్చినది. అట్టి సమస్యపై నవంబరు 20న పరిశీలన జరుప నున్నందున, దానిని పురస్కరించుకొని నగర జాతీయ గుడిసెవారల సంఘం నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ఊరేగింపులతీయడానికి నిర్ణయించినది. ఈవేర్వేరు ప్రాంతాలనుండి వచ్చే ఊరేగింపులు మున్సిపల్ కార్పొరేషను వద్ద గుమిగూడి కార్పొరేషను నిర్ణయాన్ని తెలుసుకోనున్నట్లు తెలుస్తున్నది.

ప్రస్తుత సవాల్‌ను ఎదుర్కోవాలని అధికారులకు నందా అభ్యర్థన

న్యూఢిల్లీ, నవం 18

వచ్చే రెండేళ్ళలోపున అవినీతిని నిర్మూలించాలన్న తననిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ, సక్రమమైన, ఉత్తమమైన పాలనను అధికారులు నెలకొల్పాలని హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చెప్పారు.

ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి సెంట్రల్ బోర్డు నాలుగురోజుల సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ నందా ఇంకా ఇలా అన్నారు:

"ప్రస్తుత అత్యవసర పరిస్థితివల్ల ఎదుర్కొంటున్నట్టి తీవ్రమైన విషమమైన సవాల్ మనకు ముందు ఉంటుందని నేను భావించను. మన సాయశక్తులా కృషిచేయాల్సిన సమయమిది. అయితే అందుకు తగ్గట్టుగా మనం శక్తి కొలదీ కృషి చేస్తున్నామని నేను భావించను"

ప్రస్తుతం ఉన్న పరిస్థితులవల్ల తనకు సంతృప్తి కల్గడంలేదని ఆయన అన్నారు:

"స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి మనమేదో గొప్పగా చేశాం. అందుకు మనం సంతృప్తిచెందాలి" అని ప్రజలకు చెప్పడంలో లాభంలేదని శ్రీ నందా అన్నారు.

"ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోండి పరిస్థితులను సరిదిద్దండి తగు సమయంలో పరిస్థితులను సరిదిద్దలేదని అనకుండా చూసుకోండి" అని శ్రీ నందా చెప్పారు.

ప్రస్తుత సవాల్‌ను ఎదుర్కోవాలని ఆయన ఇంజనీర్లకు, అధికారులకు చెప్పారు.

ఐ. ఎ. సి. విమాన ప్రమాదం గూర్చి విచారణ

హైదరాబాదు, నవం 18

సెప్టెంబరు 11వ తేదీన ఆగ్రా సమీపంలో జరిగిన ఐ. ఎ. సి. వైకౌంట్ విమానప్రమాదాన్ని గూర్చి పంజాబ్ హైకోర్టు రిటైర్డు చీఫ్ జస్టిస్ జి. డి. ఖోస్లా రేపుబకరోజు ఇక్కడ దర్యాప్తు జరుపుతారు.

బేగంపేట విమానాశ్రయంవద్దగల ఇండియన్ ఎయిర్‌లైన్స్ శిక్షణ కేంద్రంలో రేపు ఉదయం 10 గంటల నుండి ఈ దర్యాప్తు ప్రారంభమవుతుంది. శ్రీ ఖోస్లా నేడు ఢిల్లీ నుండి యిక్కడికి వచ్చారు.

డా॥ కె. ఎల్. రావ్ సింహళ పర్యటన

న్యూఢిల్లీ, నవం 18

కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావ్ ఈనెల 19 వ తేదీన కొలంబోలో విజ్ఞానశాస్త్రాల అభివృద్ధికి సంబంధించిన సింహళ సంఘ సమావేశంలో ప్రసంగిస్తారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో విజ్ఞానశాస్త్రం నిర్వహించేపాత్రగురించి భారతదేశంలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి అభివృద్ధినిగురించి, వీరుమూడు ఉపన్యాసాలిస్తారు.

ఈనెల 19 న కొలంబో చేరి కేంద్ర మంత్రి 22 వ తేదీకి ఢిల్లీ తిరిగివస్తారు.

చక్కెర పరిస్థితిపై మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవం 18

రేపు లోకసభలో పంచదార సరఫరా పరిస్థితిపై ఒక ప్రకటన చేయబడుతుంది. రానున్న కొద్దిరోజులలో బియ్యం పరిస్థితి చెరకు ధరలు బెల్లం పరిస్థితిపై గూడా ప్రకటనలు చేయబడుతవి.

ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి ఎ. ఎం. థామస్ నేడు లోకసభలో ఈ సమాచారాన్ని ప్రకటించారు.

శక్తిమంతమైనప్రసారక యంత్రం

సంపాదనకు ఇంకా ప్రయత్నం జరుగుతున్నదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, నవం 18

యునైటెడ్ స్టేట్సు నుండి శక్తివంతమైన ప్రసారక యంత్రాన్ని పొందేవిషయమై ఎట్టి ప్రగతి సాధింపబడలేదని వాయిస్ ఆఫ్ అమెరికా ఈ ట్రాన్సుమిటర్ ద్వారా రాష్ట్రాన్ని ప్రసారాలు చేయనిచో యునైటెడు స్టేట్సుతో ఒప్పందాన్ని చేసుకొనడంలో మనకు అభ్యంతర ముండబోదని విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు లోకసభలో తెలిపారు.

హెచ్. వి. కామత్ మరో 28 మంది సభ్యులు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇంకా ఈ అంశం ఉభయప్రభుత్వాల మధ్య సంప్రదింపుల్లో ఉన్నదని యునైటెడు స్టేట్సు ప్రభుత్వ అభిప్రాయం ఏమిటో ఇంకా మనకు తెలియరాలేదని అన్నారు.

శక్తివంతమయిన ప్రసార యంత్రాన్ని సంపాదించేందుకు ప్రయత్నం జరుగుతూనే ఉన్నదని కాని ఇంకా ఏ దేశముతో గూడా సంప్రదింపులకు దిగలేదని నెహ్రూ తెలిపారు.

నెహ్రూ జీవితం, కృషి పైవ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు

హైదరాబాదు, నవం 18

లుక్ ఫద్దవులా ప్రాచ్య పరిశోధనా సంస్థ "ప్రధాన మంత్రి నెహ్రూ జీవితం, కృషి" అను అంశంపై నిర్వహించినవ్యాసరచన పోటీలలో విజేతలైన వారికి రాష్ట్రార్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి బహుమతులు ప్రదానంచేశారు. ఈపోటీలకు న్యాయనిర్ణేతలుగా ఉండిన ప్రొఫెసర్ హరూన్ ఖాన్ షేర్వానీ, ప్రొఫెసర్ పి. వి. రాజగోపాల్, ఎస్.ఫజలుల్లా, డా॥ ఎస్.ఎ.కుమార్‌లకు మాత్రికృతజ్ఞతలు తెల్పారు. ప్రథమబహుమతి వెయ్యి రూపాయలు శ్రీమతినర్గిస్ దల్లాల్‌కు, రెండవబహుమతి 500 రూపాయలు శ్రీ యమ్. పార్థసారథికి మూడవది మూడువందల రూపాయలు శ్రీమతి విమల ఆనందంకు ఇవ్వబడినది.

అవినీతి నిర్మూలన, అవసరవస్తువుల ధరలఅదుపు

జిల్లాకలక్టర్లకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, నవం 16

ఆంధ్రప్రదేశ్‌లో 20 జిల్లాపరిషత్తులు 448 పంచాయత్ సమితులు ఉన్నాయని ఇవిసాధిస్తున్న ప్రగతి మన దేశపరిస్థితులకు అనుగుణముగా ప్రజాస్వామ్యం విజయవంతమవుతున్నదని నిరూపిస్తున్నదని రాష్ట్ర గవర్నర్ జనరల్ ఎస్.ఎం. శ్రీ నగేశ్ నేడు పేర్కొన్నారు.

జూబ్లీహాలులో జిల్లా కలక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నర్, ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ అధికార్లు ప్రధానమైన పాత్రను నిర్వహించాల్సి ఉంటుందని కలక్టర్లు తమవిధి యుక్త ధర్మాన్ని నిర్వహించడంలో ప్రజల సమస్యల సానుభూతితో అవగాహన చేసుకోవాలని కోరారు. కలక్టర్లు ఒక్క ప్రజలతోనేకాక ప్రజాప్రతినిధులతో వ్యవహరించడంలో ఉదారముగా ప్రవర్తించాలని సలహా ఇచ్చారు.

"భూసంస్కరణలు, సైన్సు సాంకేతిక పరిజ్ఞానం, సాంఘిక రిపణామాలు గ్రామీణ సమాజాన్ని సచైతన్యముగా శక్తిమంతముగా మారుస్తున్నాయి,ఈ మారుతున్నపరిస్థితుల గురించి జిల్లా పరిషత్తు చైర్‌మన్‌లు మొదలుకొని క్రిందిస్థాయివరకు ప్రజాప్రతినిధులతో సామరస్య పూర్వకమైన సంబంధాల కలక్టర్లు పరిపోషించుకోవాలి" అని అన్నారు కలక్టర్.

ఆత్యయిక పరిస్థితిలో కలక్టర్లు సమర్థంగా పనిచేసి ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించినందుకు రక్షణనిధి విశాలాలాగా వసూలుచేసినందుకు కలక్టర్లను గవర్నర్ ప్రశంసించారు.

గవర్నర్ కలక్టర్లకు సరిహద్దు పరిస్థితిని వివరించి చెప్పారు సూటిప్తంగా తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ప్రారంభ ప్రసంగంలో పరిపాలనలో లంచగొండితనాన్ని గూర్చి, శాసనసభలోనుబయటా చాలా చెప్పబడుతున్నదని ఈ అవినీతిని కూకటివేళ్ళతో నిర్మూలింపలేకున్నా చాలావరకు అదుపు చేయవచ్చని చెప్పారు.

అవినీతినిగూర్చి ప్రజలుచేసే విమర్శలు నిజమైనవే అందులో సందేహం లేదు, కాని అవినీతిని గూర్చి అతిగా చెప్పిగూడా ప్రయోజనం లేదు అని ముఖ్యమంత్రి తెలిపారు. అవినీతికి వార్తాపత్రికలు ఎనలేని ప్రాధాన్యాన్ని ఇచ్చి ప్రాముఖ్యాన్ని పెంచుతున్నాయని ప్రజలు ఈ అతిశయోక్తుల గ్రహించారనిగూడా ముఖ్యమంత్రి అన్నారు.

రు. 10 కోట్లకుపైగాకల భూమిశిస్తు మరియు వ్యవసాయ ఋణాల బకాయిల వీలయినంత శీఘ్రముగా వసూలు చేయాలని ముఖ్యమంత్రి కలక్టర్లకోరారు. ప్రణాళికాఖర్చులకై రాష్ట్ర ప్రభుత్వానికి రు 13 కోట్ల నుండి 15 కోట్లు కావాలని కొత్తగా పన్నులువేసే అవకాశాలు లేనందున రావల్సిన బకాయిల వసూలు చేయడం తగునన్నారు.

రానున్న పంచాయత్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు; ఈ విధముగా గ్రూపులు ముఠాల తగవులను అనవసర వ్యయాన్ని గణించవచ్చని అన్నారు. అవినీతికి పాల్పడే ఉద్యోగులను అధికార్లను కలక్టర్లు నిర్దాక్షిణ్యమిగా అణచాలని జీవితావసరవస్తువుల ధరలు పెరగకుండా చూడాలని కోరారు. క్రొత్తపంటలు రావడంతో పప్పు ధాన్యాల ధరలు తగ్గగలవని తాము ఆశిస్తున్నామన్నారు శ్రీ సంజీవరెడ్డి.

కలక్టర్ల సమావేశానికి అధ్యక్షత వహించిన రెవెన్యూమంత్రి ఎన్. రామచంద్రారెడ్డి శిస్తుబకాయిల వసూలుకు ఉపయోగకరమగు సలహాలు ఇమ్మని కలక్టర్లకోరారు. ప్రధానమైన రాష్ట్రాభివృద్ధిపనులకు ద్రవ్యాన్ని సనుకూలించేందుకుగాను 1962 లో చేయబడిన అదనపు శిస్తు చట్టాన్ని సరిగా అమలుపరచాలని గూడా సలహా ఇచ్చారు.

నాల్గవప్రణాళికపై ఇప్పటి కన్నా ఎక్కువ ద్రవ్యాకావాలని జిల్లాస్థాయిలో కలక్టర్ల బాధ్యతలు విస్తృతమైనవని రెవెన్యూమంత్రి అన్నారు. రెడ్ టేపిజాన్ని తగ్గించాలని ప్రభుత్వ వ్యయంలో పొదుపును అనుసరించాలని కోరారు.

34 వ ..... వారం..... రీగల్ 6, మరియు 9-45

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

లవకుశ

—భద్రియా విడుదల

10 వ వారం!

గోకుల్ ప్రొడక్షన్స్:

శ్రీ తిరుపతమ్మ కథ (తెలుగు)

విజయలక్ష్మి సెలెక్టు

అమీర్‌పేట 6-00 9-20 | బొల్లారం 2-30, 6-0 9-30

తదుపరి మార్పు:

వెంకటలక్ష్మి-ఖమ్మంమెట్టి

—పూర్ణా విడుదల

శ్రీకృష్ణమాయ ఫిల్మ్స్

పెంచిన ప్రేమ

భాను యిద్రాలంక్రాలు :: సత్యనారాయణ కృష్ణన్ పంచ

కమల్ అంజలా

హైదరాబాద్ నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

సికింద్రాబాద్ 2 ఆటలు: 6-0, 9-30

6 వ సంయుక్త వారం

విక్రం ప్రొడక్షన్స్ (మద్రాస్)

ప్యార్ కియాతో డర్నాక్యా

తారా పద్మినికపూర్, బి. సరోజాదేవి.

నిర్మాణం: మరియు దర్శకత్వం: బి. ఎస్. రంగా

సంగీతం: రవి పాటలు: షకీల్

నారంగ్- హైదరాబాద్ ఆటలు: 3-15, 6-30, 9-30.

మనోహర్- సికింద్రాబాద్ ఆటలు: 6-30, 9-30.

మరియు మోహన్- బారాగాబాద్

విజయ- లాతూర్

ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

కొద్ది రోజులు మాత్రమే

తప్పక చూచి ఆనందించండి

కమల సర్కస్

ప్రతిరోజు 2 ఆటలు: 6-30, 9-30

శుక్రవారం 3 ఆటలు: 3-0, 6-30, 9-30

శని, ఆది 4 ఆటలు: 10-30, 3-0, 6-30, 9-30



ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ - హైద్రాబాద్-అం.ప్ర.

ఆదివారం సా॥ 3-0, 6-30 ఆటలు తప్ప మిగతా రోజులలో సర్కస్ కూపన్లు కలిగిన విద్యార్థులకు మిల్లు, ఫ్యాక్టరీ వర్కర్లకు ప్రత్యేక తగ్గింపు

గమనిక: ప్రదర్శనం సికింద్రాబాద్‌కు మార్చబడదు.

6 వ సంయుక్త వారం

విఠల్ ప్రొడక్షన్స్:

గురువును మించిన శిష్యుడు

నిర్మాత మరియు దర్శకుడు: బి. విఠలాచార్య.

తా: కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, రాజశ్రీ.

అశోక్- హైద్రాబాద్ రాజేశ్వర్- సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

2 వ వారం లక్ష్మి- వరంగల్.

—పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారం

ఫిల్మ్స్ అండ్ టెలివిజన్ (బి)

* ఉస్తాదోంకే ఉస్తాద *

తా॥ అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, షకీల్, జానీవాకర్, హెలెన్.

ప్యాలెస్- హైద్రాబాద్ అలంకార్- సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30. ఆటలు: 6-30, 9-30

మరియు అశోక్- నిజామాబాద్

—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

శంకర్ మూవీస్:

ఏక్ థా అలీబాబ

(కొంతభాగం ఈస్ట్‌మన్ కలర్)

తా॥ దారాసింగ్, నిషి, హెలెన్, హీరాలాల్, ప్రైగరు జోగేంద్రసింగ్.

రాయల్ హైద్రాబాదు కృష్ణా హైద్రాబాద్ నటరాజ్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు సింధ్- తాలూర్ హబీబ్- నాందేడ్

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30

16 వ వారం

శాస్త్రీయమైన పాటలు కడుపుబ్బ నవ్వించు హాస్యం

రావల్ ఫిలిమ్స్:

దిల్ హీతో హై

★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సలీంఛటర్జీ.

జమ్‌ఖుద్- హైద్రాబాద్ ఆటలు: 3-30, 6-30, 9-30.

గుల్జార్ బొరంగాబాద్. లిబర్టీ నాందేడ్

-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

హైద్రాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్టు

మామూలు అలవెన్సులు మరియు రు.110-4-150-ఇబి-4-175-5-180-ఇబి-5-200 స్కేలులో డ్రాఫ్ట్సుమన్ కేడర్‌కు ఎన్నికకొరకు తరువాత ప్రకటించబడే తేదీలలో నిర్వహించుటకు సింపుల్ డయాగ్రమేటిక్ మరియు బిల్డింగ్ డ్రాయింగ్ మరియు డిజైనింగ్‌లో పోటీ పరీక్ష జరుపబడును. విద్యా యోగ్యతలు: ప్రభుత్వ శాఖ లేక ప్రముఖ కంపెనీ లేక సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేక సర్టిఫికేట్ లేక భారత ప్రభుత్వంచే గుర్తించబడిన డ్రాఫ్ట్సుమన్ కోర్సులలో 2 సంవత్సరముల అనుభవముతో మెట్రిక్యులేషన్ వయస్సు: 1-1-64కు 18 సం.రములు పూర్తయి 25 సం. లోపు వయస్సు. నిమ్నజాతులు / కొండతరగతులకు 5 సం. వయఃపరిమితి సడలింపు మరియు యితర విషయములలో అభ్యర్థులకు సూచనలలో వివరించబడినది.

ఖాళీల సంఖ్య:

మొత్తం 8 ఖాళీలు వానినుండి నిమ్నజాతులకు 1 సీటు కొండతరగతులకు 1 సీటు రిజర్వు చేయబడినవి. లభించని యెడల రిజర్వులేనట్లుగా భావించబడును.

ఏ పోస్టాఫీసులోనైనరు 1 నగరు చెల్లించిన రసీదు పంపి డిస్ట్రిక్టు మేనేజర్, టెలిఫోన్స్ హైదరాబాద్-1 కార్యాలయమునుండి నిర్ణీతఫారంపొంది దరఖాస్తులు పంపవలెను. పూర్తిచేయబడిన దరఖాస్తులు కోరబడిన డాక్యుమెంట్లతోసహా సమీపమునగల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ద్వారా లేక ప్రభుత్వ నిర్వేసులోవున్న అభ్యర్థులు ఆఫీసు అధికారిద్వారా పంపుచు పరీక్షరుసుము రు.4/- జతపరచి 20-12-63 లోపున యీకార్యాలయమునకు అందునట్లు పంపవలెను. సరిగాలేని దరఖాస్తులు నిర్ణీత తేదీతరువాత వచ్చిన దరఖాస్తులు నిరాకరించబడును.

DA-XVII 557)/63

నేటి రాత్రి

రాజాధిరాజు కథ

సాగర్ హైద్రాబాద్ 2-30,6-30, 9-30
ప్యారడైజ్ సికింద్రాబాద్ 6-30, 9-30
శ్రీనివాస వరంగల్
ప్రభాత్ నిజామాబాద్
టి. వి. విడుదల.

ఎయిర్ ఇండియా సంస్థ లాభాలు

ప్రభుత్వవాటాగా రూ.66.69లక్షలు కేంద్ర రవాణా మంత్రికి బహూకరణ

న్యూఢిల్లీ, నవం 18

ఎయిర్ ఇండియాసంస్థ అధ్యక్షులు శ్రీ జె.ఆర్.డి. టాటా యీ వాళ కేంద్ర రవాణా మంత్రి, శ్రీ రాజ్ బహదూరుకు రూ. 66.69లక్షలకు ఒక చెక్కును అందజేశారు. ఎయిర్ ఇండియా సంస్థలో ప్రభుత్వము పెట్టిన మొత్తం పెట్టుబడిలో ఈక్విటీ పెట్టుబడి నూటికి 50వంతులు. దానిపై నూటికి 5 వంతుల చొప్పున యీ సంస్థ ప్రకటించిన డివిడెండు పై మొత్తం.

ఎయిర్ ఇండియా సంస్థ ఏర్పడినదిలగాయితు యింతవరకూ లాభముగానే నిర్వహించబడుతోంది. 1962-63లో మాత్రము యీ సంస్థ లాభాలు నామమాత్రంగావున్నాయి. మొత్తంమీద యీ సంస్థకు రు. 8కోట్ల లాభంవచ్చింది. ఖర్చులు పోను యీ సంస్థకు మిగిలిన నికర లాభం రు.184.78 లక్షలు.

ఈక్విటీ పెట్టుబడిపై ఎయిర్ ఇండియా సంస్థ డివిడెండు ప్రకటించడం ఇదే ప్రథమం. కాని చాలా అంతర్జాతీయ విమానయానసంస్థలు నష్టమీద నడుస్తున్న తరుణంలో ఎయిరు ఇండియా సంస్థ గణనీయమైన మొత్తం లాభముగా సంపాదించడం ఘనమైన విషయమే.

1962లో యీ సంస్థ అన్నీ జెట్ విమానాలనే ప్రవేశపెట్టి అగ్రగణ్యమయింది. ఈ సంస్థకు యిప్పుడు ఆరు బోయింగు విమానాలున్నాయి. 707-320-బిలనే మరో విమానాన్ని యీసంస్థ తెప్పించుకొంటోంది. 1964 ఏప్రిల్ లో యీవిమానం యీసంస్థకు అందుతుంది. తృతీయ ప్రణాళిక పూర్తయ్యేలోగా మరో బోయింగు విమానాన్ని అంటే ఎనిమిదో బోయింగు విమానాన్ని ఖరీదు చేయాలని యీసంస్థ తలపెట్టింది.

—....

కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీచెన్నుపాటి రామకోటయ్య మృతి

శాసనసభలో సంతాప తీర్మానం ఆమోదం

హైద్రాబాదు, నవంబరు 18

విజయవాడలో ఈనెల 14వ తేదీన కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ చెన్నుపాటి రామకోటయ్య మరణించినందుకు సంతాపము వ్యక్తముచేస్తూ ఈవేళ రాష్ట్ర శాసనసభ సాను భూతి తీర్మానము కావించింది. సభవారు రెండు నిమిషాలపాటు లేచి నిలువబడి మౌనము పాటించారు. పిమ్మట మృతునిపట్ల గౌరవము వెల్లడిస్తూ స్మారక సూచకముగా సభ అరగంట సేపు వాయిదా వేయబడింది.

సభా నాయకుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి సంతాప తీర్మానము ప్రతిపాదించగా అన్ని పక్షాలవారూ శ్రీ రామకోటయ్య సేవలను ప్రస్తుతిస్తూ మాట్లాడి తమ సానుభూతి వ్యక్తము చేశారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న, నేషనల్ డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ తేన్నేటి విశ్వనాథం, యునైటెడ్ డెమోక్రాట్సు నాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రసంగించారు.

....—

చేతికాగితం పరిశ్రమ

నిరుద్యోగ స్వర్ణకారులకై ఖాదీబోర్డు సంకల్పం

హైద్రాబాద్, నవంబరు 18

రాష్ట్రములోని స్వర్ణకారుల పునరావాసానికై రాష్ట్ర ఖాదీగ్రామ పరిశ్రమలబోర్డు ఒక స్కీమును అమలు పరచబోతున్నది. ఈబోర్డు రూ.75వేల రూపాయలతో చేతికాగితము తయారీ యూనిట్‌ను ఏర్పరచగలదని దీనికైరుమన్ శ్రీ పి. తిమ్మారెడ్డి తెలిపారు. ఇందుకై నిరుద్యోగ స్వర్ణకారులతో ఒక సహకార సంఘము ఏర్పరచబడుతుంది. ఈ పరిశ్రమ 26 మంది స్వర్ణకారులకు ఉద్యోగాన్నికల్పిస్తుంది.

ఇంకా ఖాదీగ్రామపరిశ్రమలబోర్డు రాష్ట్రములోని వివిధ ప్రాంతాలలో 26వడంగి మరియు కమ్మరి కేంద్రాలు నిరుద్యోగ స్వర్ణకారులకై తెరువగలదు.

....—

కొండరాయి దొర్లిపడి ముగ్గురి మృతి

కొత్తపేటవద్ద సున్నపురాయి త్రవ్వుతున్న కార్మికుల దుర్మరణం

హైద్రాబాద్, నవం 18

విశాఖపట్నంజిల్లా కొత్తపేటవద్ద ఒక గుహ సమీపాన సున్నపురాయి త్రవ్వుతున్న కార్మికులపై ఎత్తునుండి ఒకపెద్ద కొండరాయి వచ్చి పడినందున ముగ్గురు చనిపోయినట్లు నేడిక్కడికి అధికారవర్తమానం అందింది ఆ సమయంలో అక్కడ నల్గురు పనిచేస్తున్నారట. ఈ ప్రమాదం గత శనివారము నాడు జరిగింది.

—....

కొచ్చిన్ నౌకానిర్మాణ కర్మాగారం

న్యూఢిల్లీ, నవం 18

కొచ్చిన్‌లో నౌకానిర్మాణ కర్మాగారం ఏర్పాటు 1964నుండి ప్రారంభించిన1967నుండి దీనిలో నౌకల నిర్మాణంప్రారంభం కాగలదని నౌకా వ్యవహారాల మంత్రి రాజ్‌బహదూర్ నేడు రాజ్యసభలో తెలిపారు.

టోసఫ్ మాథెన్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూజపాన్‌తో ఆర్థికసాంకేతిక సహాయానికి సంబంధించిన ఒప్పందం కుదిరిన తర్వాత ఈ కర్మాగారని నిర్మాణం ప్రారంభించబడుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేశ్ 18 వ తేదీన జూబ్లీహాలులో కలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభించినప్పటి చిత్రము. (వార్త మూడో పేజీలో)

పెద్దతరహా ప్రాజెక్టులకు జాతీయ ప్రాధాన్య పరిగణన

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి వ్యవహారాల మండలి సమావేశంలో శ్రీ చోప్రా సూచన

న్యూఢిల్లీ, నవం 18

అధికారోత్పత్తిరూపేణా గరిష్ఠ ప్రయోజనం నిర్ధించగల కొన్ని పెద్ద తరహా నీటి పారుదల ప్రాజెక్టులను జాతీయ ప్రాధాన్యంగల ప్రాజెక్టులుగా పరిగణించాలని ఈవేళ ఇక్కడ ప్రారంభమైన నీటి పారుదల, విద్యుచ్ఛక్తి వ్యవహారాల కేంద్ర మండలి సమావేశములో శ్రీ ఎం. ఆర్ చోప్రా తమ అధ్యక్షోపన్యాసంలో సూచించారు. ఈ సమావేశం నాలుగు రోజులపాటు జరుగుతుంది.

వీలైనంత స్వల్ప వ్యవధిలో ఈ ప్రాజెక్టులను అతి శీఘ్రంగా పూర్తి చేసేందుకుగాను వీటికి కేంద్రప్రభుత్వం సాధ్యమైన మేరకు సహాయం అందచెయ్యాలనీ, మొదట్లో ప్రతి రాష్ట్రం ఒక పెద్ద ప్రాజెక్టు ను ఎంచుకొని ఒకటి రెండు పంచవర్ష ప్రణాళికల కాలంలో ఆ ప్రాజెక్టును పూర్తిచెయ్యడానికిగాను చాలిన నిధులు కేటాయించాలనీ, ఇటువంటి ప్రయత్నం సఫలము కావడానికి ఆ ప్రాజెక్టులకు కేటాయించిన నిధులను మరే ఇతర ఇరిగేషన్ పథకాలకు వినియోగించకుండా చూడవలసి ఉందనీ కూడా శ్రీ చోప్రా తమ ప్రసంగంలో అన్నారు.

ఇప్పటికే అమలు జరుగుతున్న ప్రాజెక్టులు దాదాపు పరిపూర్తి కావచ్చి, క్రొత్త ప్రాజెక్టులను సాధ్యమైనంత స్వల్పవ్యవధిలో పూర్తిచెయ్యడానికి నిధులు సమకూడేదాకా సర్వసాధారణంగా కొత్త ప్రాజెక్టులపై పని ప్రారంభించరాదని కూడా శ్రీ చోప్రా సూచన చేశారు.

దేశంలో విద్యుదుత్పాదన పెంపుదలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ చోప్రా మనకు స్వాతంత్ర్యము వచ్చిననాటి నుంచి ఈ కార్యక్రమాలకు ముందు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందనీ, దేశములో అత్యవసర పరిస్థితి ఏర్పడడముతో వీటికి మరింత ప్రాముఖ్యం వచ్చిందనీ అన్నారు.

ఇన్ని సంవత్సరాలుగా దేశములో విద్యుచ్ఛక్తి కొరతగానేఉంటూ వచ్చిందనీ, విద్యుచ్ఛక్తి ఉత్పాదన కార్యక్రమాలను శీఘ్రతరంగా అమలు జరపడము జరిగిందనీ ఆయన తమ ప్రసంగములో వివరించారు.

శ్రీ చోప్రా తమ ప్రసంగములో తృతీయ ప్రణాళికా లక్ష్యాలను, అంతకంటే ముఖ్యంగా చతుర్థ ప్రణాళికా లక్ష్యాలను సాధించడానికి ఏదో ఒక ప్రణాళిక రూపొందించుకొని ఆయా ప్రాజెక్టులకు నిధులు కేటాయించడముతో సరిపోదనీ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలు రెండింటిలోనూ వివిధ పథకాలను అతిశీఘ్రంగా పూర్తిచెయ్యడానికిగాను అనేక విధాల కృషిచెయ్యవలసి ఉన్నదని పెచ్చరించారు.

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల ఇంజినీర్ల నిమిత్తం ఒక అఖిల భారత శాఖ ఏర్పాటు చెయ్యాలన్న భారత ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ చోప్రా ఈ ఏర్పాటు మూలముగా మున్ముందు ఈ శాఖల ఇంజినీర్ల శక్తి సామర్థ్యాలు పెంపొందింపచెయ్యడానికి దోహదం చేస్తుందని అన్నారు.

సరిక్రొత్తగా సరిహద్దు ఉల్లంఘనలు జరుగలేదు

లోకసభలో రక్షణశాఖ ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 18

భారత-చైనా సరిహద్దు చైనా మరియు చైనా ఆక్రమించిన భారత ప్రాంతాలలో చైనా సైనిక సన్నాహాలు కొనసాగుతున్నప్పటికీ భారత సరిహద్దును సరిక్రొత్తగా అతిక్రమించిన సంఘటనలేవీ జరుగలేదని రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చ్యవన్ నేడు లోకసభలో వెల్లడించారు.

ఆగస్టు 26న సభలో రక్షణ మంత్రి సరిహద్దు విషయమై ప్రకటనచేసినప్పటి నుండి భారత భూభాగంపై చైనా క్రొత్తగా అతిక్రమణ లేవయినా చేసిందా అని శ్రీ భక్తదర్శన్ ప్రశ్నించగా ఆయన పై సమాధానమిచ్చారు.

చైనీయులు "యథాతథ పరిస్థితి" నెలకొల్పుతున్నారనడంలో దురాక్రమణను ఎదుర్కొనడానికి భారత సైనికులు సంసిద్ధంగా ఉన్నట్టా లేదా చైనీయుల వైఖరిలో ఏదయినా మార్పువచ్చినట్టా అని శ్రీ భక్తదర్శన్ అడిగారు.

చైనీయులు స్తబ్ధతవహించారంటే అందుకు పై రెండు కారణాలు కావొచ్చని రక్షణమంత్రి శ్రీ వై.బి. చ్యవన్ అన్నారు.

—

ఫ్రెంచి జర్నలిస్టు ఆర్మండ్ లానాక్స్‌కు ఉన్నత సాహిత్య బహుమతి

ప్యారిస్, నవం 18

ఫ్రాన్స్ దేశంలోని అత్యున్నత సాహిత్య బహుమతి "ది ప్రిక్స్‌గాంకోర్టు"ను ఆర్మండ్ లానోక్స్ అను 50 సంవత్సరాల జర్నలిస్టు గెల్చుకున్నాడు. ఆయన వ్రాసిన "ప్లైన్ ది సీఎల్స్" అనునవలకు ఈ బహుమతి ఇవ్వబడింది.

విదేశీ విద్యార్థుల సలహాదారుల సమావేశం

భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి యేర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 18

భారతీయ విశ్వవిద్యాలయాలోని విదేశీ విద్యార్థుల సలహాదారుల సమావేశాన్ని న్యూఢిల్లీలో ఈ నెల 19 మంగళవారంనాడు భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి యేర్పాటు చేసింది.

ఢిల్లీవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి ఉపాధ్యక్షుడు అయిన డాక్టరు సి. డి. దేశ్‌ముఖ్, ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ సమావేశానికి సుమారు 15 మంది సలహాదారులు హాజరవుతారు. వీరేగాకుండా, కేంద్ర విద్యాశాఖ, విదేశీ వ్యవహారాలశాఖ, ఆర్థికశాఖ, ఆరోగ్యశాఖ, వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖ-ఈ శాఖల ప్రతినిధులుకూడా దీనికి హాజరుకాగలరు.

భారతదేశంలో విద్యాపఠనం చేస్తున్న విదేశీ విద్యార్థుల సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

—....

రాష్ట్ర సాహిత్య అకాడమీకి శ్రీ బి. ఎస్. మూర్తి ఎన్నిక

హైద్రాబాద్, నవం 18

కేంద్ర ప్రభుత్వంలో సమాజ భివృద్ధి శాఖ ఉపమంత్రి కవి, రచయిత అగు శ్రీ బి. ఎస్ మూర్తికి హైదరాబాద్‌లోని సుఖేలానికేతన్ వారురాష్ట్ర సాహిత్యఅకాడమీ జనరల్ బాడీకి ఎన్నుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది

రాజ్యాంగపు 17 సవరణ బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదిక సమర్పణ

గడువు తేదీ మళ్ళీ పొడిగిస్తూ లోకసభ అంగీకారం

న్యూఢిల్లీ, నవం 18

రాజ్యాంగపు 17 వ సవరణ బిల్లుకు చెందిన సంయుక్త సెలెక్టు కమిటీ నివేదికను సమర్పించే గడువు వచ్చే పార్లమెంటు సమావేశంలో మొదటిశారువుతుది దినంవరకూ పొడగించడానికి ఈవేళ లోకసభ అంగీకరించింది.

వివిధ రాష్ట్రాల్లో భూసంస్కరణలను గురించి న్యాయస్థానాల్లో కేసులు పెట్టే అవకాశాలు లేకుండా చేయగల ఈ బిల్లును వాయిదా వేస్తున్నందుకు కమ్యూనిస్టు సభ్యులు విచారం వ్యక్తపరిచారు.

మొదట్లో సంయుక్త సెలెక్టు కమిటీ నివేదిక అక్టోబరు 5 కు అందాలని నిర్ధారించబడిందిగాని తర్వాత ఆ గడువు నవంబరు 15 కు పొడిగించబడింది. ఇప్పుడది వచ్చే సెషన్ మొదటివారం ఆఖరు రోజువరకూమరోసారిపొడిగించబడింది.

శ్రీ హోమీదాజీ, శ్రీ వాసుదేవన్ నాయర్లు డిసెంబరు 1 వ తేదీకి నివేదిక అందాలంటూ సవరణ తెచ్చారుగాని వీగిపోయింది.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా ఈ సవరణను వ్యతిరేకిస్తూ సంయుక్త సెలెక్టు కమిటీవారు ప్రజాభిప్రాయ సేకరణకు వివిధ రాష్ట్రాలు పర్యటించాలనీ పేదరైతులు ఢిల్లీకివచ్చి సాక్ష్యం ఇవ్వడం కష్టమనీ పేర్కొన్నారు. స్పీకరు ఈ సూచనకు అంగీకరించలేదు. తాము చెప్పదలుచుకున్నది పోస్టు ద్వారా కూడా పంపవచ్చునని ఆయన ప్రస్తావించారు.

—

కాంబోడియా వారసుడుగా ప్రిన్స్ నరదీపో

ప్రిన్స్ నరోదం సిహనౌక్ ప్రకటన

పాంపే (కాంబోడియా), నవం 18

కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదం సిహనౌక్ తన కుమారుల్లో ఒకడైన ప్రిన్స్ నరోదం నరదిపో (17) ను తన మృతి తర్వాత కాంబోడియా అధికార పక్షం అధిపతిగా ఈవేళ నామినేట్ చేశారు.

నరదిపో ఇప్పుడు కమ్యూనిస్టు చైనాలో విద్యాభ్యాసం చేస్తున్నాడు.

బౌద్ధ మతానుగుణమైన రీతిని సామ్యవాదాన్ని అమలుపరుస్తూ జాతీయ విధానాన్ని పరిసాలనాయంత్రాంగం ద్వారా అనుసరించడానికి ప్రజల గౌరవాన్ని పొందిమేధావంతుడై మర్యాదగా ప్రవర్తించగల వ్యక్తి నరదిపో అని ప్రిన్స్ నరోదం సిహనౌక్ తన ప్రకటనలో నేడన్నారు. రాజ్య వ్యవహారాల నిర్వహణలో నరదిపోకు సహాయపడేందుకు విజ్ఞుల చేంఘాన్ని కూడా ఆయన ఏర్పాటు సశాడు.

....—

జపాన్‌లోని పాక్ రాయబారి

టోకియో, నవం 18

ఇటీవల పాకిస్తాన్-జపాన్, విమాన యాన ఒడంబడిక సంప్రదింపులు విఫలమైనందున తక్షణ సమాలోచనలకయి జపాన్‌లోని పాకిస్థాన్ రాయబారి లెఫ్టినెంట్ జనరల్ ఖలీద్‌మసూద్ షేక్‌ను పాకిస్థాన్ ప్రభుత్వం వాపసు పిలిపించింది. కరాచీనుండి కాంటన్, హాంగ్‌కాంగ్ మీదుగా టోకియోకు పాకిస్థాన్ విమానాలు ప్రయాణం చేయడానికి అనుమతికై జరిగినసంప్రదింపులు విఫలమైనాయి. చైనాతో జపానుకు దౌత్య సంబంధాలు లేనందున ఈఏర్పాటుకు జపాన్ ఒప్పుకోలేదు.

పాక్ రాయబారి 20వ తేదీన కరాచీ వెళ్తాడు.

బాత్‌పార్టీ నాయకత్వానికి సిరియామద్దతు

బీరుట్, నవంబరు 18

ఇరాక్‌లో అధికారాన్ని ప్రెసిడెంట్ అరిఫ్ హస్తగతము చేసుకోడాన్ని సిరియా జాతీయ విప్లవము డలి వ్యతిరేకిస్తూ ఫిబవరి 8 తీర్మానాన్ని పరిరక్షిస్తూ బాత్ పార్టీ అంతర్జాతీయ నాయకత్వాన్నే బలపరచడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ నిర్ణయానుసారము సిరియా సరిహద్దులు బలపరుస్తూ చర్యలు తీసుకోబడుతున్నాయి.

ప్రసిడెంట్ అరిఫ్ ప్రజాభిప్రాయాన్ని అరికట్టి ఉన్నత లక్ష్యప్రగతికి ఆటంకముగా నిలుస్తున్నాడని డెమాస్కస్ రేడియో నేడొక ప్రసారములో పేర్కొన్నది. నూనె పారిశ్రామికులు, అభివృద్ధి నిరోధకులు, ఆటోకాట్లు, ఇజాయిల్ ప్రభుత్వమూ అరిఫ్‌ను బలపరచవచ్చునని కూడా అందులో పేర్కొనబడింది.

బర్తరఫ్ అయిన ఉపప్రధాని అలీ సాలాసాదిని బలపరుస్తూనవంబరు 18న జరిగిన విప్లవ ప్రయత్నము బాత్‌పార్టీ పట్ల ప్రజలకుగల విశ్వాసాన్ని వ్యక్తపరుస్తున్నట్లుకూడా సిరియా ప్రసారములో అన్నారు.

దేశ బహిష్కృతుడై ప్రస్తుతము మాడ్రిడ్‌లోఉన్న ఇరాక్ ఉపప్రధాని అలీసాలాసాది నేడొక ప్రకటనచేస్తూ అరిఫ్ అధికార స్వీకారం విజయవంతం కాకపోవచ్చునన్నాడు. అరిఫ్‌కు ఆశ ఎక్కువ వసి, ప్రజల బలం అతనికి లేదని అతడన్నాడు. తనకు అనుకూలముగా ఇరాక్‌లో గతవారంలో జరిగిన విప్లవ ప్రయత్నము విఫలించిన మీదట గత మంగళవారంనాడు సాదీ ఇక్కడికి పారిపోయి వచ్చాడు. తర్వాత రెండు దినాలకు సాదీని వ్యతిరేకిస్తున్న బాతిస్టు వర్గంవారు కూడా ఇరాక్ ఎదిలి బీరుట్ వెళ్ళారు.

(తొలి వార్తలు రెండో పేజీలో)

బ్రహ్మపుత్రనదిలో యోధుల చితాభస్మ నిమజ్జనం

పూర్తిసైనిక గౌరవాలతో

తేజ్‌పూరు, నవం 18

నేఫా ప్రాంతములో కిందటేడు చైనా దండయాత్ర సందర్భంగా అసువులు బాసి గుర్తింపబడని సైనికుల చితాభస్మం ఈవేళ పూర్తిసైనిక గౌరవాలతో బ్రహ్మపుత్ర నదిలో నిమజ్జికరింపబడింది. మాతృదేశ రక్షణార్థము తనువులర్పించిన యోధులకు శ్రద్ధాంజలి ఘటించేందుకు ఈఉదయం నదీతీరములో వేలాది ప్రజలు హాజరైనారు.

నదీతీరంలో చితాభస్మ పాత్రలను ఊరేగింపుగా తీసుకువచ్చినఅనంతరము మృతవీరుల పట్ల గౌరవసూచకంగా శతఘ్నివందనం సమర్పించబడింది.

ప్రకటన

హైద్రాబాద్ గగనమహాల్ రోడ్‌లో గల 138 చదరపు గజాల స్థలాన్ని కొనే నిమిత్తం దాని యజమానురాలైన శ్రీమతి జైనబ్ బీ (కీ. శే. మహమ్మద్ మూసా భార్య, గగన్‌మహాల్ రోడ్) తో శ్రీ ఆర్. బాలయ్య (దుర్గయ్య కుమారుడు, హైద్రాబాద్ గాంధీనగర్ నివాసి) ద్వారా అగ్రిమెంటు కుదుర్చుకున్నాను. యజమానురాలికి అడ్వాన్స్ మొత్తం కూడా చెల్లించాను ఈ అమ్మకం వ్యవహారంలో ఎవరికైనా ఆక్షేపణ ఉన్నట్లయితే ఈ నోటీసు ప్రకటింపబడిన పిమ్మట వారం దినాలలోగా ఈ దిగువ చిరునామాదారును కలిసి తెలువవలెను. ఆ గడువు పిమ్మట అమ్మకం స్థిరపరచుకో బడుతుంది; ఆపై వచ్చే ఆక్షేపణలు చెల్లనేరవు.

శ్రీమతి కె. చంద్రమణి
(కె. అంజయ్యగారి భార్య)
1-2-158 నం. మళ్ళీ.
గగన్‌మహాల్ రోడ్,
దోమలగూడా, హైద్రాబాద్.

కొనే భూమి ఎల్లలు

ఉత్తరం — ఖాళీ ప్రదేశం
దక్షిణం — ఆరడుగుల రోడ్డు
తూర్పు — శ్రీ జీడిరామయ్య గారి ఇల్లు
పశ్చిమం — శ్రీమతి లక్ష్మీబాయి గారి ఇల్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
పి. డబ్ల్యు. డి. మెకానికల్, హెడ్‌క్వార్టర్స్ హైద్రాబాద్.

నోటీసు

నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ వద్ద బేసిక్ ట్రెయినింగ్ స్కూలు హాస్టల్ భవనాలు, ట్రెయినింగ్ స్కూలు వద్ద "బేసిక్ ట్రెయినింగ్ స్కూలు హాస్టల్ భవనాల నిర్మాణం." పనికి సంబంధించి 30-11-68 లోగా టెండర్లు కోరుతూ యీ కార్యాలయం నుండి వెలువడిన చిట్ టెండర్ నోటీసు ఇదుమూలముగా రద్దయినట్లు ప్రకటించబడుతున్నది.

(సం) సూపరింటెండింగ్ ఇంజనీర్.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్

హైద్రాబాద్ నగరం లోని మున్సిపల్ సరిహద్దులలో వున్న అన్ని ఆస్తులపైన డైరెక్టేజి కనెక్షన్‌వున్నా లేకపోయినప్పటికీ 1-4-1968 నుండి అమలుజరిపి సంవత్సరానికి చేయబడేరేటు విలువ 1% రేటులో డైరెక్టేజి పన్ను లెవీ గురించి 1955 హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 198 యొక్క సబ్‌సెక్షన్ (1) 1956 హైద్రాబాద్ చట్టం II) ప్రకారం అభ్యంతరముల కోరుచు ఒక నోటీసు ప్రచురించబడియున్నది.

దీనిపై తీయబడిన అభ్యంతరమును హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారు పరిశీలించి 24-10-1968 తేది తీర్మానం నెం. 28 లో 1-4-1968 నుండి పైన పేర్కొనబడిన రేటుప్రకారం ఆట్టి పన్ను వేయుటకు 24-10-68 న తుదినిర్ణయం గైకొనబడినది.

కావున యిప్పుడు, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం యొక్క 198 సెక్షన్‌లోని సబ్‌సెక్షన్ 2 లో కోరబడిన ప్రకారం (హైద్రాబాద్ 1956 చట్టం II) నేను అజిత్‌సింగ్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిగువ ప్రకటనను ప్రచురించుచున్నాను.

ప్రకటన

హైద్రాబాద్‌నగర మున్సిపల్ సరిహద్దులలో వున్నట్టి అన్ని విధములైన ఆస్తులపైన 1-4-1968 నుండి డైరెక్టేజి కనెక్షన్లువున్నా లేకపోయినప్పటికీ సంవత్సరానికి చేయబడేరేటు విలువ 10% యూనిఫారం రేటు డైరెక్టేజి పన్ను వసూలుచేయబడును.

(సం) అజిత్ సింగ్, ఐ. ఎ. ఎస్
కమిషనర్
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

22వ తేదీ శుక్రవారం మ॥12-30కు విడుదల

రూప్‌కళా పిక్చర్స్ సమర్పించు:

కణ్ కణ్‌మే భగ్‌వాన్

తా॥ అనిశాగుహ, మహిపాల్, రామ్‌సింగ్, కృష్ణకుమారి, రాజసేని.

నిర్మాత: మహిప్రతిషా
సంగీతం: పండిట్ శివరాం
దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ

రాయల్ హైదరాబాద్ సికింద్రాబాద్
అలంకార్ సికింద్రాబాద్
-మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.

22-11-63 శుక్రవారం మ॥ 12-0 కు గొప్ప విడుదల

హృదయాలను కలచివేసే మహోజ్వల కుటుంబగాథా చిత్రం.

మంచి చెడ్డా

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, నాగభూషణం, టి. ఆర్. రాజకుమారి, పద్మనాభం, పుష్పవల్లి, రమణమూర్తి, ఛాయాదేవి.

దర్శకత్వం: రామన్న.
సంగీతం: విశ్వనాథం, రామమూర్తి

ప్రభాత్ - హైద్రాబాద్ మరియు మార్కండేయ వరంగల్
మనోహర్ - సికింద్రాబాద్ మోహన్ నిజామాబాద్.

—విజయ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad AP.